1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శుక్రవారం డిసెంబర్ 13, 2024 www.navatelangana.com

ఈనెల 14న జాతీయ మెగాలోక్ అదాలత్

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూ

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయ ప్రతినిధి:



ఈ నెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝూ తెలిపారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబం ధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొద లగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జ్యూడిషియల్ డిపార్టుమెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందని, కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని అని సీపీ వివరించారు.

మాదన్నపేట పెద్ద చెరువు యాసంగి తైబందీ ఖరారు

నవతెలంగాణ -నర్సంపేట



మాదన్నపేట పెద్ద చెరువు యాసంగి తైబందీ ఖరారు చేశారు. గురువారం నీటిపారుదల ఇంజనీ రింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో పెద్ద చెరువు యాసింగి తైబందీ ఖరారు సమా వేశం నిర్వహించారు. చెరువులోని నీటి సామర్థ్యం, సాగు విస్తీర్ణంపై చర్చించారు. మొత్తంగా 830 ఆయకట్టు సావుకు తైబందీని నిర్ణయించినట్లు డీఈ ఎస్.సంతోష్ తెలిపారు. ఇందులో దుబ్బ కాలువ కింద కుమ్మరిగడ్డ బుర్ర నుంచి చివరి ఆయకట్టువరకు 270 ఎకరాలు కాగా పెద్ద కాలువ కింద పాలాయి రామస్వామి బుర్ర నుంచి వరంగల్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వరకు 260 ఎకరాలు, చివరి ఆయకట్టు నుంచి కుప్పలోని బుర్ర వరకు 300 ఎకరాలు ఆయకట్టు కేటాయించినట్లు చెప్పారు. ఈసమావేశంలో ఏఈ నితిన్, రైతులు చిలువేరు కుమారస్వామి, కొమ్మాలు, చింతల సాంబరెడ్డి పాలాయి గోవర్ధన్, తిరుపతిరెడ్డి, తాటికొండ కొమురయ్య, బన్న ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో సిబ్బందికి అందని జీతాలు

ఐదునెలలుగా ఎదురుచూపులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో శానిటేషన్ సిబ్బందికి జీతాలు అందకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాంట్రాక్ట్ పద్ధతిన 35 మంది శానిటేషన్ సిబ్బంది వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్నారు. ఐదు నెలలుగా ఆస్పత్రి సిబ్బందికి జీతాలు అందకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారు. గురువారం ఐదు నెలలుగా జీతాలు అందడం లేదని ఆస్పత్రి డాక్టర్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తిని కోరినట్లు త్వరలోనే వచ్చే విధంగా కృషి చేస్తానని సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడినట్లు తెలిసింది. ప్రభుత్వ ఆస్పత్రిలో శానిటేషన్ సిబ్బంది విధులు కీలకంగా ఉన్నప్పటికీ ఐదునెలలు గా జీతాలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే జీతాలు అందించి సిబ్బందికి సహకరించాలని కోరుతున్నారు.

గుండెపోటుతో ఆర్మీ జవాన్ రమేష్ మృతి

నవతెలంగాణ-ఖానాపురం



ఆర్మీ జవాన్ గుగులోతు రమేష్ గుండెపోటుతో గురువారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య లలితతో పాటు కుమారుడు కుమార్తెలు ఉన్నారు. వేప చెట్టు తండా గ్రామనివాసి. 13 సంవత్సరాల నుండి దేశ రక్షణకై పాటుబడి కుటుంబాన్ని వదిలి బార్డర్‌లో జవాన్‌గా విధులు నిర్వహించిన రమేష్ మృతి చెందడంతో తండావాసులలో విషాదఛాయలు అమలుకున్నాయి. వీరి కుటుంబానికి ప్రభుత్వం అండగాఉండాలని తండావాసులు కోరుతున్నారు.

ప్రభుత్వం క్రీడాకారులకు అండగా నిలుస్తోంది

నెక్కొండ మార్కెట్ చైర్మన్ హరీష్‌రెడ్డి

ముగిసిన సీఎం కప్ క్రీడలు



నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వం క్రీడాకారులకు అండగా నిలవడంతోపాటు ప్రోత్సాహకాలు అందిస్తోందని, దానిలో భాగంగా ఇటీవల అంతర్జాతీయ క్రీడల్లో ఓ క్రీడాకారిణికి నగదు చెక్కుతోపాటు ఉద్యోగం ప్రభుత్వం కల్పించిందని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి అన్నారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగా నెక్కొండ మండలంలో విద్యోదయ గురుకుల పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాపోటీలు ముగిసాయి. క్రీడల ముగింపు సమావేశంలో ప్రతిభచాటిన బాలుర, బాలికల ఆరు టీంలను జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేయడంతోపాటు సర్టిఫికెట్లను మండల ప్రత్యేకాధికారి అనురాధ, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌లతో కలిసి చైర్మన్ క్రీడాకారులకు అందజేశారు. ప్రభుత్వ క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభకు పదునుపెడుతోందని, ప్రభుత్వ ప్రోత్సహంను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ క్రీడల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నాగార్జున్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువతీ యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలి...

ఎంపీడీవో నల్లా శ్రీవాణి..

నవతెలంగాణ - చెన్నారావుపేట



యువతీ యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలని ఎంపీడీవో నల్లా శ్రీవాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శ్రీవాణి హాజరై మాట్లాడారు. క్రీడల వల్ల సహకార భావన, ఐక్యత పెంపొందుతుందని, యువతీయువకులు ప్రతిరోజు గంటపాటు క్రీడలపై సమయాన్ని కేటాయించాలన్నారు. ఆరోగ్యవంతమైన శరీరం ద్వారానే మానసిక, శారీరక వికాసం జరుగుతుందన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో మండలానికి చెందిన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను కనబరచాలని కోరారు. విద్యార్థులు పాఠశాల దశనుండే క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడల విజయవంతానికి కృషి చేసిన మండల ఇన్‌ఛార్జ్ వీరగోని స్వప్న, వ్యాయామ ఉపాధ్యాయులు భిక్షపతి, రమేష్, కమలమ్మ , మంజుల నరసింహలను ఎంపీడీవో శ్రీవాణి అభినందించారు.

మున్సిపల్ కార్మికులకు ఈనెల 20 లోపు వేతనాలు ఇవ్వాలి

సీఎంహెచ్ వో డాక్టర్ రాజా రెడ్డికి సీఐటీయూ వినతి

నవతెలంగాణ-వరంగల్

మున్సిపల్ కార్మికులకు ఈనెల 20 లోపు వేతనాలు ఇవ్వాలని బల్దియా సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డికి సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ నాయకులు సింగారపు బాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దళితులకు అత్యంత పెద్ద పండుగ క్రిస్టమస్ పండుగ అందువల్ల పండుగను ఆనందంగా నిర్వహించుకుంటారు. వారికి ముందస్తుగా వేతనాలు అందిస్తే కొత్త బట్టల తో పాటు ఇతరత్రా సరుకులు కొనుక్కొని ఆనందంగా పండుగను జరుపుకుంటారు. అందుకే పారిశుద్ధ కార్మికులకు వేతనాలు క్రిస్మస్ ముందే ఇవ్వాలని కోరుతున్నామన్నారు. కమిషనర్‌తో మాట్లాడి కార్మికులకు వేతనాలు ఇప్పిస్తామని కార్మిక యూనియన్ నాయకులకు బల్దియా సీఎంహెచ్ఓ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మున్సి పల్ యూనియన్ గ్రేటర్ వరంగల్ నాయకులు టి.ఉప్పలయ్య, జన్ను ప్రకాష్, యాస బాబు, జీవన్ కుమార్, సందెల భిక్షపతి, పిండి రవి, కొమ్ము దాసు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో ర్యాగింగ్‌ను నిర్మూలించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలోని జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల హాజరు, మానసిక స్థైర్యం, తదితర అంశాలను కళాశాల యాజమాన్యాలు నిరంతరం సమీక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అన్ని కళాశాలల్లో ఆంటీ-డ్రగ్ కమిటీలు, టెలీమానస్, పరీక్ష ఫీజుల చెల్లింపు, అడ్మిషన్లు, డ్రాప్‌అవుట్ విద్యార్థుల హాజరు మెరుగుపర్చుకోవడంపై చర్యలు, పేరెంట్స్ కమిటీ మీటింగ్ తదితర అంశాలపై నివేదికలు సేకరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలై పోతున్నారని చదువుమీద, కుటుంబ బాధ్యతల పట్ల తల్లిదండ్రుల పట్ల నిరంతరం వారితో మాటాడాలన్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో అధ్యాపకులు ప్రణాళిక బద్ధంగా బోధన చేసి 100 శాతం ఉత్తీర్ణత ఫలితాలను సాధించాలని ఆదేశించారు. చదు వులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులతో పాటు, వారు కూడా ఉత్తీర్ణులు అయ్యేందుకు ప్రణాళికతో చేయాలని ఆదేశించారు. కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ర్యాగింగ్ అనేది పరిచయం పెంచుకునేలా ఉండాలి విద్యార్థులకు మద్దతుగా భావించే గౌరవం, సానుభూతి, కలుపుకుని పోయే స్వభావ సంస్కృతిని ప్రతిబింబించేలా ఉండాలన్నారు. ఈసమావేశంలో జిల్లాస్థాయి అధికారులు, మామునూర్ ఏసీపీ తిరుపతి, డీఆర్‌వో విజయలక్ష్మి, ఆర్‌అండ్‌బీ ఈఈ జితేందర్ రెడ్డి, జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, డీఎంహెచ్ఓ సాంబశివరావు, జిల్లా మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో ప్రత్యేక కార్యక్రమాలకు ఏర్పాట్లు

ఈనెల 14న జిల్లాలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల్లో నిర్వహించే ప్రత్యే క కార్యక్రమాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారుల తో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల నెలవారి డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు పై ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ నెల 14న నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లి దండ్రులు ఈకార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్‌లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గురుకుల, విద్యాసంస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను విద్యార్థినులకు రూ.275, విద్యార్థులకు రూ 200కు పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. అన్ని కులాల పేద విద్యార్థులకు మెరుగైన వైద్య కల్పనే లక్ష్యంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఈఓ జ్ఞానేశ్వర్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పాలత, పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి , సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో రుణమాఫీ ఫిర్యాదుపై డీఎవో విచారణ

అలంఖానిపేటలో బ్యాంకు అధికారులు, రైతులతో విచారణ

నవతెలంగాణ - నెక్కొండ



రైతు రుణమాఫీకి సాంకేతిక కారణాల దృష్ట్యా కారణంతో నిలిపేయడంతో అర్హతలున్నప్పటికీ రైతులందరికి రుణమాఫీ వర్తించలేదని పంట రుణమాఫీ వర్తింపజేయాలని నెక్కొండ మండలం అలంఖానిపేట, బొల్లికొండ, పెద్దకొర్పోలుతోపాటు మరో మూడు గ్రామాల రైతులు కలెక్టరేట్‌లో ఇటీవల ఫిర్యాదు చేశారు. రైతుల ఫిర్యాదుమేరకు కలెక్టర్ ఆదేశాలమేరకు జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి అనురాధ గురువారం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏఓ నాగరాజుతో కలిసి బ్యాంకును సందర్శించి అధికారులు, రైతులతో మాట్లాడారు. అలంఖానిపేట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పరిధిలోని అలంఖానిపేట, తోపనపల్లి, బొల్లికొండ, పెద్దకొర్పోలు, చిన్నకొర్పోలు గ్రామాల 1477 మంది రైతులు పంట రుణాలు తీసుకున్నట్లు రికార్డుల్లో ఉందన్నారు. రికార్డులో 1477 మంది రైతులు రూ.10.90 కోట్లు బ్యాంకు రుణాలు తీసుకున్నప్పటికి 506 మంది రైతులకు రూ. 3.69 కోట్లు రుణమాఫీ వర్తించగా 971 మంది రైతులకు సాంకేతిక కారణాల దృష్ట్యా రూ. 7.21 కోట్లు రుణమాఫీ వర్తించలేదన్నారు. బ్యాంకులో రుణాలు తీసుకున్న రైతులు రెన్యూవల్ చేసుకున్నప్పటికి సుమారు 400 మందికి పైగా రైతులకు రుణమాఫీ సుమారుగా రూ.4 కోట్లు వర్తించలేదని, మరికొంత మంది రైతులు మాత్రం రెన్యూవల్ చేసుకోని కారణంగా నిలిచిపోయినట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రైతుల వివరాలను రుణమాఫీకి ప్రభుత్వం కోరగా నెక్కొండలోని నాలుగు బ్యాంకులతోపాటు ఐవోబీ వివరాలను సైతం ప్రభుత్వానికి నివేదించారు. రైతుల వివరాలు నివేదించే క్రమంలో బ్యాంకులోని కోర్ బ్యాంకింక్ ఫార్మాట్‌లో తప్పు దొర్లినట్లు సమాచారం. అర్హతలున్న రైతుల వివరాలు రుణమాఫీలోని సాంకేతిక కారణాలపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తున్నట్లు డీఎవో అనురాధ తెలిపారు.

కల్తీ.. కాలం చెల్లిన బేకరీ ఉత్పత్తులపై టాస్క్‌ఫోర్స్ కొరడా



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ లక్ష్మీపురం బొడ్రాయి సమీపంలోని వినాయక క్వాలిటీ ఎంటర్ ప్రైజస్ అను బేకరీ ప్రొడక్ట్ దుకాంలో కాలం చెల్లిన బేకరీ పదార్థాలు, పాడైపోయిన కాలం చెల్లిన దాదాపు 25 రకాల సుమారు రూ. 92,301 విలువ గల బేకరీ ఐటమ్‌లను టాస్క్ ఫోర్స్ పోలీసులు చేసుకున్నారు. వరంగల్ మహా నగరంలో ఫుడ్ సేఫ్టీ విషయంలో నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝూ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ జి.బాబు లాల్ తన సిబ్బందితో వరంగల్ లోని లక్ష్మీ పురం బొడ్రాయి సమీపంలో నడుపుతున్న వినాయక క్వాలిటీ ఎంటర్ ప్రైజస్ అను బేకరీ ప్రొడక్ట్ దుకాణంలో వరంగల్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ జి.బాబులాల్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణమూర్తి లు సంయుక్తంగా దాడి చేసి అమ్మకానికి సిద్ధంగా ఉన్న కాలం చెల్లిన, పాడైపోయిన బేకరీ పదార్థాలు సుమారుగా రూ. 92,301ల విలువ గల 25 రకాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకుని షాప్ ఓనర్ (నిందితుడు)వనం శ్రీనాథ్‌ను విచారణ నిమిత్తం ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌కు అప్పగించారు.

నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై చర్యలు

టాస్క్ ఫోర్స్ సీఐ బాబూలాల్

ఆహార భద్రత విషయంలో అపరిశుభ్రంగా, కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయించినా, నిబంధనలు ఉల్లంఘించినా వ్యాపారులపై చర్యలు తప్పవు, ప్రముఖ బ్రాండ్‌లను మార్పు చేసి విక్రయాలు చేస్తున్న నకిలీ వస్తువులపై నిఘా ఉంచాం. గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయిస్తే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006, 2011 రూల్స్, రెగ్యులేషన్స్ ప్రకారం నిబంధనలు పాటించని ఫుడ్ సేఫ్టీ శాఖ సహాయంతో వ్యాపా రులపై చర్యలు తీసుకుంటాం.

బేకరీ మాస్టర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ నగర పరిధిలోని బేకరీ మాస్టర్స్ అండ్ వర్కర్స్ కలిసి నూతనంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. గురువారం ఎల్బీనగర్ లోని కాస్మో ఫంక్షన్ హాల్‌లో ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షుడు తాజోద్దీన్ మాట్లాడుతూ వరంగల్ నగరంలోని బేకరీ మాస్టర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు, రిజిస్ట్రేషన్ చేయించడంలో మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు దంపతులు అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేసారు. యూనియన్ లోని సభ్యులకు ఐడీ కార్డులే కాకుండా లేబర్ కార్డులు ఇప్పించిన కొండా మురళికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ యూనియన్ తరపున కొండా దంపతులకు అండగా ఉంటామన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ యూనియన్ సభ్యులు కలిసికట్టుగా ఉండాలని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను అర్హులైన వారికి అందే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. ఐడి కార్డ్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంతేజార్ గంజ్ సీఐ షుగర్, విశిష్ట అతిథులు స్థానిక కార్పొరేటర్ పూర్ణన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అయూబ్‌లు హాజరయ్యారు.

తాగు నీటి కొరత నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు

నవతెలంగాణ - పర్వతగిరి



మండలంలోని తురుకల సోమారం గ్రామంలోని చెరువు ముందుతండాలో గత కొంత కాలంగా తాగునీటి ఎద్దడి సమస్యను అధిగమించేందుకు గురువారం ప్రత్యామ్నాయ నివారణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిధులతో మంజూరు కాగా బోరు వేశారు.అనంతరం కొబ్బరికాయ కొట్టి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎస్‌కే.మహ్మద్ ఆలీ, సరోజన, లచ్చు నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల మైనారిటీ నాయకులు ఎస్‌కే.అక్బర్ పాషా, అజ్మీరా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆదాయాభివృద్ధి సాధించాలి...

ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ కాంత్

సమైక్య సిబ్బందికి అభినందనలు తెలిపిన ఎస్‌బీఐ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మహిళలు ఆ దాయాభివృద్ధి సాధి ంచాలని ఎస్ బీఐ బ్యాంక్ మేనేజర్ మోహన్ కాంత్ అ న్నారు. గురువారం ఎస్‌బీఐ.ఆధ్వర్యంలో సిబిఆర్ఎం మీటింగ్‌తో పాటు ఆశా జ్యోతి మండల సమైక్య ప్రాజెక్టు నిర్దేశించిన పనులకు సంబంధించిన అంశాలలో ముందంజలో ఉన్నందున జిల్లా యంత్రాంగం అభినందిస్తూ అందించినటువంటి రన్నింగ్ ట్రోఫీతో సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాంకు మేనేజర్ మోహన్‌కాంత్ మాట్లాడుతూ మహిళలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, రాబోయే రోజులలో ప్రతి సంఘం కార్పస్ నిలువలతో ఆదర్శవంతంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమైక్య ట్రోఫీని కైవసం చేసుకోవడం చాలా సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఈశ్వర్, మండల సమైక్య అధ్యక్షులు హైమ, మమత, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లు కట్టయ్య, మాణిక్యం, మంజుల, సుజాత, శ్రీలత, వీవోఏలు సుధ, ఆమని, మంజుల, పర్వీన్, కుమారస్వామి, శ్యాం ,శరత్ బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు .

ముగ్గురు ఎస్సైలు బదిలీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ముగ్గురు ఎస్సైలను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో వి. గోవర్ధన్‌కు నల్లబెల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా, ఆత్మకూరు ఎస్సై జె.పరమేశ్వర్‌ను శాయం పేటకు బదిలీ కాగా ప్రస్తుతం శాయంపేట ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్. ప్రమోద్ కుమార్‌ను సీసీఎస్ కు బదిలీ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని 33 గ్రామాలలో నున్న పోలింగ్ కేంద్రాల వివరాలను తెలియపరచడం జరిగిందని ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని మండలం లోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని ఎంపీడీవో ఛాంబర్‌లో గురువారం ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా 33 గ్రామపంచాయతీలలో 288 వార్డులు వారిగా పోలింగ్ కేంద్రాల వివరాలు తెలియపరచడం జరిగిందని ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో రేపటిలోగా తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో చల్లా వెంకటేశ్వర్లు, నరుకుడు రవీందర్, చింతల శ్రీనివాస్, జె.రవి, మాదాసి యాకూబ్, పి.దయాకర్‌లతో పాటు ఎంపీవో పాక శ్రీనివాస్, కార్యాలయ టైపిస్ట్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది



నవతెలంగాణ - చెన్నారావుపేట

మండల కేంద్రంలోని పుప్పాల రజిత-ప్రదీప్ రెడ్డిల పుత్రిక మనుశ్రీ-ప్రణీత్ రెడ్డి ల వివాహ వేడుకలు నర్సంపేటలోని సత్యం ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను నిండు మనసుతో అక్షింతలు వేసి ఆశీర్వదించినారు. ఈకార్యక్రమంలో బాల్నే వెంకన్న, యువ నాయకుడు కంది కృష్ణ చైతన్యరెడ్డి, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, మాజీజడ్పీ కో-ఆప్షన్ ఎండీ.రఫీ, మండల ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్, పర్ష రవి కిరణ్, సుదర్శన్ గౌడ్, ఎద్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-నయీంనగర్

ఈనెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈనెల 14న జాతీయ మెగా లోక్‌అదాలత్ ఉన్నందున రాజీపడదగిన కేసుల్లో క్రిమినల్, సివిల్ తగాదా కేసులు, ఆస్తివిభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్‌బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీపడే అవకాశం ఉంటుందన్నారు. రాజీయే రాజమార్గమని చిన్నచిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథాచేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్‌లు, ఇతర పోలీస్ సిబ్బంది రాజీపడదగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్‌నిర్వహించి రాజీపడేలా అవగాహన కల్పించడం జరుగుతుందని ఎవరైనా తమ కేసుల్లో రాజీకావాలి అనుకున్నవారు పోలీస్‌లను సంప్రదిస్తే లోక్‌అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందన్నారు.

వేజ్‌బోర్డు అడ్వైజరీ సభ్యులుగా చంద్రమౌళి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా శాయంపేటకు చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ నియమిస్తూ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రప్రకాష్ 1982లో కాంగ్రెస్ పార్టీలో చేరి అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తూ అంచలంచెలుగా ఎదిగారు. 1992లో పరకాల మార్కెట్ కమిటీచైర్మన్‌గా, 1995 లో శాయంపేట గ్రామసర్పంచ్‌గా, 2001లో ఎంపీపీగా, శాయంపేట చేనేత సొసైటీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టారు.2018లో చంద్ర ప్రకాష్ ఎంపీటీసీగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా ఎంపిక చేసింది. తన నియామకానికి సహకరించిన సీఎంరేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర మినిమంవేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ లకు బాసాని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వేప కలప తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట

ఫారెస్ట్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేప కలపను ట్రాక్టర్లో తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య తెలిపారు. డీఎఫ్ఓ కథనం ప్రకారం వేప కలపను ట్రాక్టర్ లో అక్రమంగా పరకాలకు తరలిస్తుండగా బుధవారం రాత్రి శాయంపేట బస్టాండ్‌సెంటర్‌లో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా గమనించిన ట్రాక్టర్ డ్రైవర్ తౌటంరాజు ట్రాక్టర్ను ఒకగల్లీలో నిల్పచేసి ఉంచాడు. విషయం తెలుసుకున్న ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారపల్లి సునీల్ గమనించి డీఎఫ్ఓ లావణ్య, ఎస్సై ప్రమోద్‌కుమార్‌కు సమాచారం అందించగా ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డీఎఫ్ఓ ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య కలప ట్రాక్టర్‌ను వరంగల్ ఫారెస్ట్ ఆఫీసుకు తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్‌రాజుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఆత్మకూరు

నూతనంగా పరకాల ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సతీష్ బాబును మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం పరకాల ఏసీపీకార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్‌గౌడ్, తిరుమలగిరి మాజీ సర్పంచ్ బూరరాజేందర్, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, రెడ్డి సంఘం మండల అధ్యక్షులు రేవూరి సంపత్ రెడ్డి, ఏసీపీని కలిసిన వారిలో ఉన్నారు.

ఇల్లు లేని నిరుపేదలను గుర్తించాలి : ఎంపీడీవో



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిలువ నీడలేని నిరుపేదలను గుర్తించి వారికి గూడు కల్పించాలని హసన్‌పర్తి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని పెంబర్తిలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపిడిఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నట్టు తెలిపారు. ఎలాంటి తప్పులకు అవకాశం కల్పించకుండా ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు చూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తి చేయాలని కోరారు. ఈ సర్వేలో ఎంపీఓ కరుణాకర్ రెడ్డి,గృహ నిర్మాణ డి.సిద్ధార్థనాయక్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ చైర్మన్ నాగవల్లి శ్రీనివాస్, కమిటీ సభ్యులు జోరుకపూల, తాళ్లపల్లి రమాదేవి రమేష్, గోపాల్, సునీల్ , సుధాకర్,కార్యదర్శి, కన్వీనర్ పరకాల హేమలత, కారోబార్ చాతల సదానందం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

సైబర్ మోసగాళ్లలతో అప్రమత్తంగా ఉండాలని కేయూ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుంకరి రవికుమార్ అన్నారు. గురువారం హసన్ పర్తి మండలం భీమారంలోని ఎస్‌వీఎస్ కళాశాలలో సైబర్ మోసాలు, నార్కోటిక్ డ్రగ్స్, ట్రాఫిక్ రూల్స్‌పై పోలీసు కళా జాగృతి బృందంతో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందని, విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్‌కు బానిసలు కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో కేయు ఎస్ఐ, పోలీస్ కళా జాగృతి బృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఈనెల 14 నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై జె.పరమేశ్వర్ తెలిపారు. పరకాల కోర్టు పరిధిలో నమోదైన కేసులను సంబంధించిన కక్షీ దారులు రాజీ చేసుకోవాలని కోరారు.



గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వర్తించాలి : అదనపు కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ విధులకు కేటాయించిన అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాలులో ఈనెల 15,16 తేదీల్లో జరగనున్న గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల హాల్ టికెట్, ఫోటో గుర్తింపును క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద నిర్వర్తించాల్సిన విధుల సంబంధించి నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులకు వివరించారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్లు ప్రొఫెసర్ సదానందం, ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 14న గురుకులాల్లో ప్రత్యేక కార్యక్రమం : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 14న జిల్లాలోని అన్ని గురుకుల హాస్టళ్లలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గురుకులహాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40శాతం డైట్ చార్జీలను, 16ఏళ్ల అనంతరం ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200శాతం పెంచడంతోపాటు గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని వివరంచారు. ఈనెల 14 నుండి అమలయ్యే నూతన డైట్, కాస్మోటిక్ చార్జీల పై జిల్లాలోని ప్రతీగురుకులంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండలస్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు.పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతీ గురుకుల హాస్టల్‌లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భూముల సర్వే పై కలెక్టర్ సమీక్ష

ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గుట్ట పరిధిలో ఫారెస్ట్, పట్టా భూముల సర్వేపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలో ఉన్నఫారెస్ట్, పట్టాదారు భూముల సర్వే ఎంతవరకు వచ్చిందనే వివరాలను సర్వే, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి టోల్ ఫ్రీ నెంబర్

ఇందిరమ్మ ఇళ్లపథకానికి సంబంధించి ప్రజల సందేహాలు నివృత్తి చేసేందుకు, ఫిర్యాదుల స్వీకరణ, వివరాల కోసం జిల్లా కలెక్టరేట్‌లో టోల్‌ఫ్రీనెంబర్ 1800 425115 ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఈనెల 16 నుండి ఈటోల్ ఫ్రీ నెంబర్ అన్ని పనిదినాల్లో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు.

ఎర్రజెండా పూర్వవైభవానికి కృషి చేయాలి





- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ-సుబేదారి

ఎర్రజెండాకు పూర్వవైభవం తీసుకురావాలని సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) హన్మకొండ సౌత్ మండలంలో కేంద్రంలో శాఖమహాసభలు ఘనంగాముగిశాయి.ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా రాజ్‌హోటల్ హంటర్‌రోడ్డు నుంచి యూటీఎఫ్‌భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి పార్టీజెండా ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ రైతుల భూములను కార్పొరేట్‌శక్తులకు అప్పజెప్పేందుకు అగ్రిస్‌యాక్ట్ పథకాన్ని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చేందుకు యత్నిస్తోందని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూములను కంప్యూటరీకరణ చేసి రైతు ఐడీకార్డుతో దాన్ని అనుసంధానం చేసి కొనుగోలు,అమ్మకాలు సులువుగా జరిగేందుకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. తద్వారా బలహీనమైన రైతులకు ఆశచూపి ఆ భూములను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని, ఈ చట్టం ద్వారా భవిష్యత్‌లో రైతులు కూలీలుగా మారే అవకాశం ఉందన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ద్వారా స్థానిక సంస్థలు నిర్వీర్యం కావడంతో పాటు ప్రాంతీయ పార్టీలు కనుమరుగవుతాయని తెలిపారు. ప్రజలు తిరగబడితే ప్రభుత్వాల మనుగడ కష్టమని, ఇటీవల శ్రీలంక, నేపాల్‌లో జరిగిన పరిణామాలే ఉదాహరణ అన్నారు. లగచర్లలో ఫార్మా కంపెనీ రద్దు కమ్యూనిస్టులు ముందుండి పోరాడటం వల్లనే సాధ్యమైందని గుర్తుచేశారు. ప్రజాఉద్యమాలు నిర్వహించి బలమైన శక్తిగా ఎదుగుతామని, ఎర్రజెండాకు పూర్వ వైభవం తేవాలని పిలుపునిచ్చారు.

అనంతరం జిల్లా కార్యదర్శి చక్రపాణి, కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశభవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టివేసే కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇళ్లు, ఇంటిస్థలాల కోసం పేదలు ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుబంధు,రుణమాఫీ రైతులందరికీ అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సాగు భూములకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జేపీనగర్ ఏ శాఖ కార్యదర్శిగా చేరిపెల్లి కుమారస్వామి, బి శాఖ కార్యదర్శిగా ఎస్‌కె.లతీఫ్,మహిళాశాఖ కార్యదర్శిగా నేతకాని భారతిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, బొల్లారం సంపత్, నోముల కిషోర్, ఆలకుంట్ల మల్లయ్య, ఎన్నాం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే రేవూరి





నవతెలంగాణ-నడికూడ

రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారంమండలం రాయపర్తిలో అంగన్వాడీ సెంటర్‌కు ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఫ్లెక్సీల రూపంలో గ్రామాల్లో ఏర్పాటు చేయాలని నాయకులకు, కార్య కర్తలకు సూచించారు. ఆర్థిక సర్దుబాటు చేసుకుంటూ అంచెలంచెలుగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణతల్లి రూపకల్పనలో మన సాంప్రదాయాలు, సంస్కృతులు,చారిత్రక నేపథ్యాలను పరిగణలోకి తీసుకొని ఒక నిండైన రూపాన్ని తీర్చిదిద్దామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా అభివృద్ధి కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోడాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ జి.నాగరాజు, ఎంపీడీవో సిహెచ్.శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్‌గౌడ్, పర్నెం మ ల్లారెడ్డి, అంగన్వాడీలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

108 సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మండల కేంద్రంలో ప్రభుత్వం నుండి మంజూరైన 108 అంబులెన్సును సర్వీస్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన అంబులెన్స్ సర్వీసును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ నూతన అంబులెన్స్ సర్వీస్ ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు వైద్య సదుపాయం త్వరితగతిన అందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య , ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.లలితా దేవి, నడికూడ, రాయపర్తి వైద్యాధికారులు డాక్టర్ స్వాతి, డా.దివ్య, డా.అనూహ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, హన్మకొండ జిల్లా ఈఎంఈ లక్ష్మణ్,ఈఎంటి శంకర్‌రావు శ్రీనివాస్, భాస్కర్ పైలట్స్ పూర్ణచందర్, రాజు రాజేందర్, హరిబాబు, ఆర్‌డీఓ. కె. నారాయణ తహసిల్దార్ జి.నాగరాజు, ఎంపీడీవో సీహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటనారాయణను ఆదర్శంగా తీసుకోవాలి

- రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్‌రెడ్డి



నవతెలంగాణ-నయీంనగర్

సేవా కార్యక్రమాలతో సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ చందంరెడ్డి అన్నారు. గురువారం రెడ్‌క్రాస్‌భవన్‌లో వెంకటనారాయణగౌడ్‌కు రెడ్‌క్రాస్ పాలక మండలి, వైద్యులు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వెంకటనారాయణగౌడ్ తనసతీమణి పేరుపై స్వచ్ఛంద సంస్థనుస్థాపించి మహిళలకు కుట్టుమిషన్లు, విద్యార్థులకు పరీక్షల మెటీరియల్, పాఠశాలకు అవసరమైన సామాగ్రి అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రెడ్ క్రాస్ టైలరింగ్ కేంద్రంలో శిక్షణపూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు కుట్టుమిషన్లు అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, చెన్నమనేని జయశ్రీ, టైలర్ ట్రైనర్ విజయ, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై సదస్సు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని మండల పరిధిలోని వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో గురువారం ఎంపీడీవో ఫణిచంద్ర పోలింగ్‌స్టేషన్‌ల ఏర్పాటుపై అవగాహన సదస్సునిర్వహించారు. 24 గ్రామ పంచాయతీలకుగాను 212 వార్డులు ఉండగా, ఓటర్ల జనాభా ఆధారంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదలచేశారు. ఓటర్లకుఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కేంద్రాలనుఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎంపీఓ రంజిత్ కుమార్, నాయకులు వైనాల కుమారస్వామి, ఎండి.వలిహైదర్, మారేపల్లి మోహన్, కోమటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ-శాయంపేట

ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలుచేసిన కాంగ్రెస్‌ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, ఎన్నం శ్రీనివాసరెడ్డిలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని భారత జాగృతి యువత రాష్ట్రకార్యదర్శిఅమ్మఅశోక్ డిమాండ్‌చేశారు. గురువారం నాయకులు పూజారి నాగరాజ్, నకీర్త రాజు, పల్లెర్ల అనిల్, రవిలతో కలిసి మాట్లాడారు.

చలి మంటల వద్ద జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-శాయంపేట

చలికాలంలో చలి తీవ్రతను తట్టుకోవడానికి వేసుకునే చలి మంటలు కాగేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, లేనియెడల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని ఈఎంటీ ఏనుగు రాజు అన్నారు. పోచారం గ్రామానికి చెందిన కొయ్యాడ ప్రవళిక చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో గురువారం ఉదయం చలిమంటలు కాచుకుంటుండగా, ప్రమాదవశాత్తు చీర అంటుకొని శరీరం వెనుక భాగం కాలిపోయింది. స్థానికులు 108 అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతో శాయంపేట అంబులెన్స్ హుటాహుటిన చేరుకొని బాధితురాలని తీసుకొని ఈఆర్‌సిపి డాక్టర్ మౌనిక సలహా మేరకు ఈఎంటి ఏనుగు రాజు, పైలెట్ కొండ తిరుపతిలు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు.

రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రంలో ధర్మ సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి చేపట్టబోతున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ఆపార్టీ మండలఅధ్యక్షులు మల్యాలఅమరేందర్ గురువారం పిలుపునిచ్చారు.

ప్రకాష్‌కు జాతీయ ఉత్తమ పర్యావరణవేత్త అవార్డు



నవతెలంగాణ-ఎక్సైజ్‌కాలనీ

కాజీపేట పట్టణా నికి చెందిన పర్యావరణ పరిరక్షకుడు ప్రకాష్ జా య ఉత్తమపర్యావ రణవేత్త అవార్డుకు ఎంపికయ్యారు. సుమా రు 15ఏళ్లుగా పర్యావరణ పరిక్షణలో భాగంగా చెట్ల నరికివేతను అడ్డుకోవడం, చెట్లు నరికివేసిన వారిపై ఫారెస్ట్ అధికారులకు, జీడబ్ల్యూఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసి వారికి జరిమానా పడే విధంగా చేయడం, గుట్టలపై విత్తనాలు చల్లడం, మొక్కలు నాటి పరిరక్షించడం, ప్లాస్టిక్ నివారణ, మట్టి విగ్రహాల ఆవశ్యకత పై ప్రజలకు అవగాహన కల్పించడం, చెరువులలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం చేశారు. వీరి సేవలను గుర్తించిన ఎస్‌హెచ్‌ఆర్‌సీ, సోషల్ జస్టిస్ వారు హనుమకొండ రాయల్ ఫంక్షన్ హాల్ లో సంస్థ జాతీయ చైర్మన్ శ్రీనివాస్ పర్యావరణ పరిరక్షకుడు ప్రకాష్‌ను జాతీయ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ పర్యవరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జీవరాశి మనుగడ అనేది పర్యావరణంతో ముడిపడి ఉందన్నారు.

ప్రతిభా పరీక్షలు అభ్యసన సామర్థ్యాలను వెలికితీస్తాయి : గణిత ఫోరం కన్వీనర్



నవతెలంగాణ-ఎక్సైజ్‌కాలనీ

ప్రతిభా పరీక్షలు విద్యార్థులకు విషయపరిజ్ఞానం పెంపొందించేందుకు ఉపయోగ పడుతాయని తెలిపారు .దీనివల్ల పోటీ పరీక్షలు రాయడం సులభతరం అవుతుందని జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ గణిత ఫోరం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో గణిత ప్రతిభా పరీక్షలు జిల్లా సైన్స్ సెంటర్‌లో గురువారం తెలంగాణ గణితఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు తౌటం భాస్కర్ అధ్యక్షతన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ విజేతలకు బహుమతులు,మెడల్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కఠిన పరీక్షలను ఎదుర్కొ నేందుకు ప్రతిభ పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపరీక్షకు మండలస్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ ప్రతిభ పరీక్షల్లో ఆంగ్ల తెలుగుమాధ్యమాల్లో గురుకులాల్లో మొదటిస్థానం పొందిన విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రిటైర్డ్ డైట్ లెక్చరర్ సోమయ్య మాట్లాడుతూ గణితంలో ప్రతిభ కలిగిన విద్యార్థి మిగిలిన సబ్జెక్టులోనూ ప్రతిభను కనబరుస్తారని శాస్త్రీయంగా రుజువైందని తెలిపారు. గణితం పట్ల విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టి సులభ పద్ధతిద్వారా గణితాన్ని బోధించే ఉపాధ్యాయులు విద్యార్థులకు జీవితాంతం గుర్తుకు ఉంటారని, విద్యార్థులకు గణితంలో బేసిక్ నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గణితఫోరం ప్రధాన కార్యదర్శి బోయినపల్లి మహేష్‌కుమార్,కోశాధికారి పుల్లూరుమల్లికార్జున్, కందగట్ల సురేష్, కంది శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవోలు నెహ్రూగౌరి,రాజు, డీఎస్ఓ శ్రీనివాస్, స్వామి, దేవునూరి, ఆనం ద్, బింగి కృష్ణమూర్తి, దహగం రమేష్ , గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు

విజేతలు వీరే ...

ఆంగ్లమాధ్యమం నుండి పి.శివప్రియా, ఫాతిమా స్కూల్, అనూష జెడ్పిఎస్-ఎస్ పెద్ద పెండ్యాల, యు.కళ్యాణి బేగం జడ్పీహెచ్ఎస్ పీచర సెలెక్ట్ అయ్యారు. తెలుగు మాధ్యమం నుండి టీ.నవదీప్ జెడ్పిహెచ్ఎస్ భీమదేవరపల్లి, ఎం.అన్వేష్ జెడ్పిహెచ్ఎస్ సూరారం, గణేష్ జడ్పిహెచ్ఎస్ వెల్లంపల్లి ఎంపియ్యారు. గురుకులాల నుండివి.వైష్ణవి టిజిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ హసన్‌పర్తి, సాత్విక పీజేఎస్ డబ్ల్యు ఆర్ఎస్ పెంబర్తి, ఎంజెపిడబ్ల్యూఎస్ శాయంపేట నుండి ఎంపికయ్యారు.

ఎస్సై హరీష్ కుటుంబానికి అండగా తోటి మిత్రులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీష్ కుటుంబానికి 2020 బ్యాచ్ ఏఆర్, సివిల్, టీజీఎస్పీ ఎస్సైలు అండగా నిలిచారు. గురువారం ఎస్సై హరీష్ స్వగ్రామం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లిలో బాధిత కుటుంబీకులను వారు పరామర్శించారు. అనంతరం ఎస్సై హరీష్ తో తమకున్న అనుబంధాన్ని ఎస్సైలు గుర్తు చేసుకుని కన్నీరు పెట్టుకున్నారు. భవిష్యత్తులో ఎస్సై హరీష్ కుటుంబానికి ఎటువంటి ఆపద వచ్చినా అండగా ఉంటామన్నారు. ఎస్సై హరీష్ తల్లిదండ్రులకు రూ.16,15,000 ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి సంబంధిత పత్రాలను అందజేశారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

3

జయశంకర్

భూపాలపల్లి-ములుగు

శుక్రవారం డిసెంబర్ 13, 2024

జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లో రాణించాలి

- ఎంపీడీఓ పి జవహర్‌రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

సీఎం కప్ మండలస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులు జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లో రాణించి కప్ సాధించాలని ఎంపీడీవో పి జవహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండలస్థాయి సీఎం కప్ -2024 క్రీడలు ముగియగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జవహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణస్థాయి క్రీడాకారులు అద్భుత క్రీడా ప్రతిభ ప్రదర్శిస్తున్నారని, జిల్లాస్థాయి క్రీడల్లో కూడా ప్రతిభను చాటి కప్ సంపాదించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల స్థాయిలో జరిగిన వాలీబాల్ కబడ్డీ కోకో, అథ్లెటిక్స్ క్రీడలలో విజేతలకు పార్టిసిపేషన్స్ ధృవపత్రాలను ఎంఈఓ గొంది దివాకర్, ఎంపీఓ శరత్‌కుమార్, పీఈటీలతో కలిసి ఎంపీడీఓ అందజేశారు. ఈనెల 16న జరిగే జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో మండలస్థాయి విజేతలు పాల్గొంటారని తెలిపారు.

గ్రూప్- 2 పరీక్షలను విజయవంతం చేయాలి

జిల్లాలో 2195 అభ్యర్థులు, 9 పరీక్ష కేంద్రాలు

ఈనెల 15, 16న రెండు సెషన్స్ లో పరీక్షలు : జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర



నవతెలంగాణ - ములుగు

డిసెంబర్15, 16 తేదీల్లో జరగనున్న టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలను సాఫీ జరిగేలా అందరూ సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టిజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డిఓ, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్‌తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. పరీక్షా కేంద్రాల వద్ద తగినంత పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తొద్దని, నిరంతరాయ విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని, తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో 2195 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్2 పరీక్ష రాస్తున్నారని, 9 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్, ఇన్‌చార్జి అదనపు(స్థానిక సంస్థలు) కలెక్టర్ సంపత్‌రావు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వివరించారు. ఈనెల 15న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 పరీక్ష ఉంటుందని అన్నారు. పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేసారన్నారు. పేపర్-2 పరీక్ష మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30గంటలకు మూసివేస్తారన్నారు. 16న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 పరీక్ష ఉంటుందని, పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30గంటలకు మూసివేస్తారన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-4 ఉంటుందని, పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారని అన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు మధ్యాహ్నం పరీక్ష కోసం 1.30 గంటలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ సదానందం, ఆర్‌సి మల్లేశం, ఏఆర్‌సి బాలయ్య, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

మంత్రి శ్రీధర్ బాబు, శైలజ రామయ్య దంపతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు,శైలజ రామయ్య దంపతులు ఆకాంక్షించారు. గురువారం దత్తాత్రేయ నవరాత్రుల్లో భాగంగా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంల శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలోగురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహానికి అభిషేకాలను నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన లక్ష్మీ గణపతి దత్త హోమంలో పాల్గొన్నారు. కాగా, వివిధ ప్రాంతాల నుంచి సందర్శకులు భారీగా తరలొచ్చారు.



తైబందీ ఖరారు : ఐబీ అధికారులు

నవతెలంగాణ-గణపురం

గణపసముద్రం సరస్సు ఆయకట్టుకు 2024, 25 రబీ వరి సాగు కోసం తైబందీ ఖరారు చేశారు. గురువారం మండల కేంద్రంలో ఐబీ ఈఈ బసవ ప్రసాద్‌గౌడ్, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో ఐబీ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. అందరి ఆమోదంతో ఊటు కాల్వ, కోటకాల్వ కింద 400 ఎకరాలకు, మత్తడి కాల్వకు 550 ఎకరాలకు, కొత్త కాల్వ, చుట్టుకాల్వకు 400 ఎకరాలకు తైబందీ ఖరారు చేశారు. ప్రస్తుతం గణప సముద్రం సరస్సులో నీటిమట్టం 26.8 అడుగులు ఉండగా, ఇందుకు అనుగుణంగా తైబంది ఖరారు చేశారు. ఈ కార్యక్రమంలో ఐబీ ఏఈలు మహేందర్, సమ్మరావు, ఎమ్మార్ దేవేందర్, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.



కేటీకే-8 ఇంక్లైన్‌లో ఘనంగా 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజుపల్లి గ్రామంలోని కేటీకే 8 ఇన్‌క్లైన్‌లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. జనరల్ మేనేజర్(పర్యావరణం) బి సైదులు, జనరల్ మేనేజర్(భూపాలపల్లి) ఎ రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. ఉద్యోగులకు భద్రతా ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కమిటీ సభ్యులు వివిధ భద్రతా ప్రాంతాలను సందర్శించి చెక్‌లిస్ట్ ప్రకారం తనిఖీలు నిర్వహించారు. భద్రతా ప్రమాణాలు పాటించడం భవిష్యత్తులో మరింత మెరుగ్గా అమలు చేయడం కోసం మార్గదర్శకాలు అందజే శారు. ట్రేడ్ టెస్ట్‌లలో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు ప్రదా నం చేసి, వారి నైపుణ్యాలను అభినందించారు.

రాజకీయపార్టీల నాయకులతో సమావేశం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో ఎంపీడీఓ భాస్కర్ అధ్వర్యంలో గురువారం గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన డ్రాఫ్ట్ ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఏమైనా అభ్యంతరాలు ఉంటే చెప్పాలన్నారు. మండలంలోని 17 గ్రామ పచాయతీలలో 33.580 ఓట్లు ఉన్నాయన్నారు. గ్రామాల వారీగా అప్పయ్యపల్లి గ్రామంలో 778. బసవరాజు పల్లి. లో 1690, బుద్దారం గ్రామంలో2954, బుర్రకాయల గూడెం గ్రామంలో 478, చేల్పూర్ గ్రామంలో 8711, ధర్మారావుపేట గ్రామంలో 898, గాంధీనగర్ గ్రామంలో.1693, గణపురం గ్రామంలో 6739, గొల్లపల్లి గ్రామంలో 842, కర్కపల్లి గ్రామంలో 967, కొండాపురం గ్రామంలో 898, లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో 688, మైలారం గ్రామంలో 1132, నగరంపల్లి గ్రామంలో 1798, పరుశురాంపల్లి గ్రామంలో 1141. సీతారాంపురం గ్రామంలో 1624, వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో 549 ఓట్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుడు పాల్గొన్నారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో

నవతెలంగాణ-మహదేవపూర్

రాబోవు గ్రామపంచాయతీల ఎన్నికల నిర్వహణకు రూపొందించిన డ్రాఫ్ట్ ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై గురువారం మహా దేవపూర్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు మాట్లా డుతూ... మహదేవపూర్ మండలంలో 18 గ్రామపంచాయతీలలో మొత్తంగా 25232 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 162 పోలింగ్ కేంద్రాలు ఎర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలపై ఏదేని అభ్యంత రాలు ఉంటే రేపటిలోగా లిఖితపూర్వకంగా సమర్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్, బీజేపీ మండల అధ్యక్షు లు ఆకుల శ్రీధర్, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఎండి అలీమ్ పాల్గొన్నారు.

ముసాయిదా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

నవతెలంగాణ-పలిమెల

రెండవ సాధారణ ఎన్నికల్లో ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల జాబితాను ఎంపీడీవో శ్రీనివాస్ గురువారం ప్రకటించారు. పలు రాజకీయ పార్టీల మండలస్థాయి ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పోలింగ్ కేంద్రాల గురించి తెలియజేశారు. అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరగా ఎవరు అభ్యంతరాలు తెలుపలేదని ఎంపీడీవో స్పష్టం చేశారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా చేపట్టాలి

- అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పారదర్శకంగా అవినీతికి తావు లేకుండా సర్వే చేయాలని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) సంపత్‌రావు అన్నారు. గురువారం మండలంలోని కోయగూడ ఎల్లాపురం, తదితర గ్రామాల్లో జరుగుతున్న సర్వేను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా రూపొందించిన యా ప్‌లో సర్వే చేసిన కుటుంబాలు, ఇళ్ల వివరాలను పొందుపర్చాలని కోరారు. ఎలాం టి ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు ఉన్న వెంటనే నా దృష్టికి తీసుకు రావాల న్నారు. సర్వే బందానికి ప్రజలు సహకరించాలని కోరారు.

మండల ప్రత్యేక అధికారి, సివిల్ సప్లయ్ డీఎం రామపతి మండలంలోని శివాపురంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను చేపట్టారు. ఈసర్వేను సిబ్బంది ఏవిదంగా చేస్తున్నారని పరిశీలించారు. గ్రామంలో ఉన్న ఇళ్లు, కుటుంబాల వివరాలను సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఆన్లైన్ సర్వే ను పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో సుమనవాణి అన్నారు. గురువారం మండలంలోని కాటాపూర్‌లో ముమ్మరంగా గత నాలుగు రోజుల నుండి పంచాయతీ కార్యదర్శి కోరం భాగ్యరాణి ఆధ్వర్యంలో నడుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సందర్శించి పరిశీలించారు. ఈ సంర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరుపేదలకు నివాసం కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. మండలంలో అర్హులైన లబ్దాలకు ఇంద్రమ్మ ఇల్లు అందించేందుకు అధికారులు సమయంతో కృషి చేయాలని సూచించారు. దరఖాస్తారుల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలన్నారు. ఆమె వెంట కారోబార్ యాకూబ్ ఉన్నారు.

ఇందిరమ్మగృహాల సర్వే ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజ కవర్గానికి 3500 ఇంద్రమ్మ గ హాలు మంజూరు చేస్తామని ఇచ్చిన ఆమె వరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశా ల మేరకు మండలంలోని ప్రతి గ్రా మంలో గురువారం నుండి ఇందిర మ్మ లబ్దిదారుల ఎంపిక సర్వే అయా గ్రామాల గ్రామ కార్యదర్శులు సర్వే నిర్వ హించారు. ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి అన్యాయం జరగకుండా పటిష్టంగా సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతోపాటు ఇటు ఇందిరమ్మ గ్రామ కమిటీలు, అటు అధికారులు గ్రామ కార్యదర్శులు సర్వే ప్రారంభించారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

- ఎంపీడీవో ఎల్ భాస్కర్

నవతెలంగాణ-గణపురం



యువకులు, విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశా లలో సీఎం కప్ క్రీడల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండల స్థా యిలో గెలుపొందిన జట్లను అభినందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజ మని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గెలుపొం దిన జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మోట పోతులు శివశంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ పీఈటి సరిత అన్ని పాఠశాలల పిఈటిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఐటీయూ సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ సింగరేణి కాల రీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం కార్మికుల సంతకాల సేకరణ, దానికి సంబంధించి ఆందోళనలకు సిద్ధం కండి పోస్టర్ ను భూపాలపల్లి ఏరియా కేటికే-1 గని ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య ఆధ్వర్యంలో జరి గింది. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ సింగరేణి కార్మికులు ప్రస్తుతం ని వాసం ఉంటున్న ఎవరి క్వార్టర్సు వారికే కేటాయించాలని లేదా 250 గజాల స్థలం ఇవ్వాలని, అలవెన్స్‌లపై ఐటీ మాఫీ చేయాలని, మారుపేరులను సవరింపు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ చేపడుతున్నట్టు బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య తెలిపారు. కార్మికులందరూ సంతకాలు చేసిన ప్రతులను సంస్థ సీఎండీ, ముఖ్యమంత్రులకు పంపిస్తామని తెలిపారు.

'డైట్ కార్యక్రమం' పండుగలా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ - ములుగు



జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాల ల్లో ఈనెల 14వ తేదీన నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ని ర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశవేశ మందిరంలో గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పి స్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచిన నేపథ్యంలో జిల్లాలోని 84 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శా తం డైట్ చార్జీలను పెంచిందన్నారు. 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కా స్మోటిక్ చార్జీలను 200శాతం పెంచిందన్నారు. విద్యార్థుల తల్లులను ఈ కార్యక్ర మానికి ఆహ్వానించి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతిని ధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా అవగాహన కల్పిం చేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండలస్థాయి అధికారులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతంతో మేలు : ఏంపీఓ రహిమోద్దిన్

నవతెలంగాణ - ములుగు



గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతం ద్వారా పిల్లల సంక్షేమం, రక్షణకు ఎంతో మేలు జరుగుతుందని ఏంపీఓ రహిమోద్దిన్ అన్నారు. ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో గురువారం గ్రామ బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏంపీఓ రహీమొద్దిన్ ముఖ్య అతిథిగా పాల్గొని కమిటీ సభ్యులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. పిల్లల సమస్యలను పరిష్కరించడంలో కమిటీ ముఖ్య భూమిక పోషించాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆవశ్యకతపై వివరించారు. కమిటీ సభ్యులు గ్రామంలో పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. బాల్య వివాహాలు, శారీరక, మానసిక వేధింపులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి, సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ విక్రమ్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరవధిక సమ్మె @ 3వరోజు

నవతెలంగాణ - ములుగు



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19300మంది సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం ములుగు జిల్లా కేంద్రంలో మూడవ రోజు కొనసాగాయి. ఖాళీ టీ కప్పులతో కాలే కడు పులతో వినూత్న నిరసన తెలిపారు. గత సంవత్సరం వరంగల్ లోని ఏకాశిలా పార్క్‌లో సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు సమ్మె చేస్తున్న దీక్ష శిబిరానికి మద్దతు తెలపడానికి వచ్చిన నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చాల ని కోరారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, ఆలోపు కనీస వేతనం అమలు చేసి, రీ-ఎంగేజ్ విధానాన్ని తొలగించాలన్నారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.20 లక్షలు,ఆరోగ్య బీమా రూ.10లక్షలు వర్తింపజేయాలన్నారు. పిటిఐలకు, సమగ్ర శిక్షా ఉద్యోగుల వలే 12 నెలల వేతనం ఇవ్వాలని, విద్యా శాఖలో విలీనం చేయాలని కోరారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వలే రిటైర్మెం ట్ బేనిఫిట్స్ కల్పించాలని, తదితర డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణా కర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్య క్షులు ఎండీ ఫిరోజ్, బి విష్ణు, సహాయ కార్యదర్శులు వసంతలక్ష్మి, భరత్ నాయక్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు స్వాతి, ప్రవీణ్,స్వాతి, చిరంజీవి, స్వామి, తిరుమల, అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదశాత్తు చెరువు లో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రమాదశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతిచెం దిన సంఘటన గురువారం మడల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా తా డ్వాయి మండల కేంద్రంలో ఇంద్రనగర్‌కు చెందిన సాధు వీరస్వామి(50), మేనల్లుడు కుమార్‌తో కలిసి వీరస్వామి చేను కాపలాకు పడుకోవడానికి రాత్రి మంచ వద్దకు వెళ్లారు. అత్యవసరం నేపత్యంలో బండారి సాంబయ్య చెరువు లో దిగి బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు పడి మునిగి మృతిచెందారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్ నాగారం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. మృతుడి మేనల్లుడు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతిచెందిన పేద కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం

- పాదము ద్రలు గుర్తించాం : ఎఫ్‌ఆర్‌ఓ కోట సత్తయ్య

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం సృష్టిస్తుంది. గత రెండు రోజుల క్రితం పెద్దపులి మంగపేట మండలం చింతపల్లి వద్ద గోదావరి నది దాటి వచ్చిందని అక్కడి అటవీశాఖ అధికారులు తెలిపారు. అధికారులు అక్కడే పులి అడుగులు గుర్తించారు. కానీ, ఆ పెద్దపులి గురువారం తాడ్వాయి మండలంలో పంభాపూర్ అటవీలో రాంపూర్ నార్త్ ఏరియాలో సంచరిస్తున్నదని, తమకు కనిపించిందని కొందరు ఆదివాసి రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాగా పులి సంచారాన్ని అటవీశాఖ అధికారులు ధ్రువీకరించారు. మండలంలోని పంబాపూర్ గ్రామ శివారు రాంపూర్ నార్త్ అటవీ ప్రాంతంలో పెద్దపులి పాదముద్రలు గుర్తించామని ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య తెలిపారు. పులికి సుమారు 6 నుంచి ఏడేళ్ల వయస్సు ఉంటుందని అంచనా వేశారు. ఇది ఇక్కడి నుంచి వచ్చిందో వివరాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. పులి పాదముద్రలు అనుసరించి పంబాపూర్ అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అంచనా వేశారు. పంబాపూర్ దాని పరిసర గ్రామాలలో అటవీశాఖ అధికారులు పంబాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలకును సంచరించరాదని, పశువుల విషయంలో జాగ్రత్త వహించాలని వారిని అప్రమత్తం చేశారు.

యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మంగపేట



యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఆ సంఘం జిల్లా కోశాధికారి ములకాల వెంకటస్వామి అధ్యక్షతన ఎన్నుకున్నారు. మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన యూటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ ఎన్నిక జరి గింది. యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ములకాల వెంకటస్వామి ఎన్నికల పర్యవేక్షణ అధికారి కొండల్ కొండ చెంచయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి, యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడిగా గుండం పురుషోత్తం, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్రీని వాస్, ఉపాధ్యక్షులుగా మాలోతు రాజు, కోశాధికారిగా జ్ఞానేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా ఎస్ గంగాభవాని, జ్ఞానేశ్వర్‌రావు, సతీష్‌కుమార్, కే శ్రీనివాసరావు, ఎం కావ్య, డి విజయ్‌కుమాం, బి శ్రీను, కె అశోక్, ఎం కావ్య, వి ప్రసాద్‌ను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అనంతరం మూలకాల వెంకటస్వామి మాట్లాడుతూ యూటీ ఎఫ్ రెండవ జిల్లా మహాసభ శనివారం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండలానికి చెందిన ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్య హక్కు చట్టంలోని నిబంధనలను బాధ్యతలను పాటిస్తూ విద్యార్థులకు సేవలందించాలని కోరారు.

పోఛాపూర్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

- పేదలకు కొత్త బట్టలు పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని బంధాల గ్రామపంచాయతీ పరిధి లోని మారుమూల గ్రామమైన పోఛాపూర్‌లో స్థానిక సంఘ కాపరి ఈసం అబ్ర హం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఉపసర్పంచ్ యాప మోహన్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు మంకిడి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పేదలకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతా లకు అతీతంగా ఘనంగా చేసుకునే పండుగ క్రిస్మస్ అని తెలిపారు. సర్వ మాన వాళి సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కురుసం రమేష్, తైదల జ్యోతి, ప్రవీణ్ కుమార్, జోసఫ్, యెహెూవా, రాబర్ట్ రమేష్ కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

- ఎంపీడీవో సుమన వాణి

నవతెలంగాణ -తాడ్వాయి



ప్రభుత్వం జారీచేసిన డాక్టర్ పోలింగ్ స్టేషన్లో జాబితా పై మండలంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీవో సుమన వాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, సిపిఎం తదితర పార్టీల అధ్యక్షులు కార్యదర్శులతో ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుమన వాణి మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం గుర్తించిన ముసాయిదా పోలింగ్ స్టేషన్లో జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈనెల 12లోగా తెలియజేయాలని తెలిపారు. మండల వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాలను గుర్తిస్తూ ముసాయిదా జాబితాను రూపొందించామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి అన్నారు. వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి, తుది జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్



నవతెలంగాణ-లింగాలఘణపురం

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఆదేశించారు. మండలంలోని బండ్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, కొనుగోళ్ల రిజిస్టర్లను తనిఖీ చేసి, సంబంధిత వివరాలపై ఆరా తీశారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ఓపీఎంఎస్ లో రైతుల ధాన్యం కొనుగోలు వివరాలను సరైన విధంగా నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ రవీందర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్రీయ అవగాహనను కలిగి ఉండాలి

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థులు శాస్త్ర భావనలను అవగాహన చేసుకుని నిజజీవితంలో ఆచరించడం వల్ల శాస్త్రీయ దృక్పథం పెరిగి సమాజం అభివృద్ధి అవుతుందని పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం ఓరుగంటి రమేష్ అన్నారు. తెలంగాణ జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం పాలకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పాలకుర్తి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభ పరీక్షను నిర్వహించారు. ఈపరీక్షలోమండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.మధుకర్ ప్రథమస్థానంలో, ఎం.శ్రీజ ద్వితీయస్థానంలో ప్రతిభను కనబరిచి ఈనెల 28న జనగామలో జరిగే జిల్లా స్థాయి పరీక్షకు ఎంపికయ్యారని తెలిపారు. జీవశాస్త్ర ప్రతిభ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధా నం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అన్నావజ్ఝల నరసింహమూర్తి, గోపాల్, ఉపాధ్యాయులు జయశ్రీ, కొండయ్య, రమేష్ బాబు, వరలక్ష్మి, బాబయ్య, నందకుమార్‌లు విద్యార్థులను అభినందించారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు టిపిటిఎఫ్ జనగామ జిల్లా పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కలెక్టరేట్ ఎదుట సర్వ శిక్ష ఉద్యోగులు చేపట్టిన దీక్షా శిబిరంలో గురువారం టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులో న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు చేస్తున్న సమ్మెకు ఉద్యమానికి టి పి టి ఎఫ్ సంపూర్ణ మద్దతిస్తూ అండగా ఉంటుందనని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను పెట్టి చాకిరీ నుండి విముక్తి చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి, టైం స్కేల్ ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగుల లాగా అన్ని సౌకర్యాలు కల్పించాలని, మెడికల్ రియంబర్స్మెంట్, హెల్త్ కార్డ్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కమిటీ బాధ్యతలు యు.శ్రీహరి, సత్యనారాయణ రెడ్డి ,లక్ష్మణ్‌జీ,ఎ.రాజారెడ్డి, జే.రాజేందర్,యం.గణేష్,యం.ప్రభాకర్, శివకుమార్, శ్రీనివాస్,నరహరి, కనకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-బచ్చన్నపేట



విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిరెడ్డి అకాడమి జనగామ జిల్లా ప్రతినిధి గొట్టె కనకయ్య అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఇంచార్జ్ హెచ్ఎం బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో అన్నిరంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభాపరీక్షకు హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బహుమతులను ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ డాక్టర్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి అందించారు. విజేతలుగా ప్రథమ బహుమతి భార్గవి జెడ్పీహెచ్ఎస్ పోచన్నపేట, ద్వితీయ బి.కావ్య, జెడ్పీహెచ్ఎస్ కట్కూర్‌లు ఎంపికయ్యారు.

ఈ కార్యక్రమంలో బయలజికల్ సైన్సు మండల కన్వీనర్ యాదగిరి, ఉపాధ్యాయులు గట్టు రామ చంద్రం, సుదీర్ రెడ్డి,స్పందన, శ్రీనివాస్,జీవనకుమారి, నర్సిహ్మారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్షికోత్సవాలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

సీపీఐ 99వ వార్షికోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కార్య దర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రంలో నాయకులు ఎండీ రహ్మతుల్లా అధ్య క్షతన పార్టీ మండల కమిటీ సమావే శం గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దాడిత, పీడిత ప్రజల పక్షాన గడిచిన 99 ఏండ్లుగా పేదలపక్షాన సుదీర్ఘ పోరా టాలు చేస్తుందన్నారు. ప్రస్తుతం దేశంలో నిరంకుశ మతోన్మాద ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎండీ.యునుస్, మండల కన్వీనర్ సముద్రాలరాజు, ఆశీర్వాదం, యాదగిరి, నాగరాజు, నాయకులు పస్తం పథ్విరాజ్, పొన్న సాయిలు, కొలిపాక రంజిత్, ఎల్లయ్యలు పాల్గొన్నారు.

అయ్యప్ప గుడి నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలోని బీడీకాలనీలో నిర్మించ తలపెట్టిన అయ్యప్ప గుడి నిర్మాణానికి మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన సామాజిక వేత్త కోడూరు శివకుమార్ గౌడ్ 50 బస్తాల సిమెంటుకు నగదు ఆలయ కమిటీ సభ్యులు కొత్తపల్లి రాజమౌళి, యాదగిరిలకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్ల సిద్ధిరాములు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన మహేసుని (బీడీల)మల్లేశం అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి అంతక్రియలకు రూ.5 వేలు శివకుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో చుంచు నాందేవ్, కుందారం వెంకటనర్సయ్య, కుందారసత్యనారాయణ, కుందారపు దశరథ, ఉప్పరి రఘుపతి, చెవిటి రాములు, దాసు తదితరులు పాల్గొన్నారు.

బిబాయిస్ లయన్స్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ-జనగామ

లయన్స్ క్లబ్ జనగామ బిభాయిజ్ సభ్యుడు యాంసాని రోషన్ - సంధ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా జనగామ పట్టణంలోని ప్రెస్టెన్ ప్రాంగణం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు డా. డి.శివశంకర్ మార్గదర్శనం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కన్న శ్రీనివాస్, ఎల్. కిషోర్, బాలకష్ణ, కే. అనిల్, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి విద్యానాథ్ చేయూత

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని చిన్నరామన్‌చర్లకు చెందిన గుండా మల్లేశం మృతి విషయం తెలుసుకుని జంగిటి విద్యానాథ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఊర్మిళ, మంత్రి ఐలుమల్లయ్య, నూనెముంతల బాపుగౌడ్, మంగళంపల్లి శ్రీనివాస్, నర్సింహా చారి,చింతల కరుణాకర్,మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి, కళ్లెం రమేష్‌లు పాల్గొన్నారు.

పారా క్రీడల స్వర్ణపతక విజేత కృష్ణవేణికి కలెక్టర్ సన్మానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అంతర్జాతీయ పారాక్రీడల్లో స్వర్ణపతకం సాధించిన జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ మండలం విశ్వనాథపురంకు చెందిన మాచర్ల కృష్ణవేణిని గురువారం కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ సన్మానించారు. కృష్ణవేణి పుట్టుకతోనే దివ్యాంగురాలు. ఒకటవ తరగతి నుండి పదవతరగతి వరకు హనుమకొండ అదాలత్‌లో దివ్యాంగుల బాలికల వసతిగృహంలో ఉంటూ పక్కనే ఉన్న ప్రభుత్వ సుబేదారి హైస్కూల్లో విద్యను అభ్యసించింది.చిన్నప్పటి నుండి చదువులో, ఆటల్లోరాణిస్తూ ఉన్నతచదువులపై మక్కువతో ఎంబీఏ, ఎంఫిల్ పూర్తిచేసి ప్రస్తుతం కేయూలో కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్లో పీహెచ్‌డీ చేస్తుంది. కృష్ణవేణిలో ఉన్న ప్రతిభను గుర్తించిన పీసీఐ మెంబెర్ సింగారపు బాబు వద్ద పారా త్రోబాల్‌లో 2021 నుండి శిక్షణ తీసుకున్నారు. ఈ నెల 5,6,7 తేదీల్లో కాంబోడియాలో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన ఆమెను జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా క్రీడల విభాగం అధికారి వెంకటరెడ్డి, జిల్లా సంక్షేమ సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-జనగామ

ఇందిరమ్మ ఇళ్లసర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధిచేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న మొబైల్‌యాప్ సర్వే ప్రక్రియను గురువారం రఘునాథపల్లి మండలం నిడిగొండ, శ్రీమన్నారాయణపురం గ్రామాల్లో పరిశీలించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్‌యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ స్వయంగా దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం కలిగి ఉన్నారా ? ప్రస్తుతం నివాసం ఉంటున్న ఇంటి యజమాని ఎవరు ? పాత పెంకుటింట్లో ఉంటున్నారా ? పక్కా గృహమా ? నివేశన స్థలానికి సంబంధించి ఏమైనా ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా ? అని ఇలా తదితర అంశాలను పరిశీలిస్తూ, యాప్‌లో వివరాలు నమోదు చేయించారు. సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా ? ఇప్పటివరకు ఎంత మంది వివరాలను సేకరించారని అధికారులను కలెక్టర్ వివరాలు అడిగి, వారికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా వివరాలను సేకరించి, ఆన్లైన్ లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఈ మేరకు జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 80 వేల దరఖాస్తులు వచ్చాయని, ప్రతి గ్రామ పంచాయతీకి సర్వేయర్ గా పంచాయతీకార్యదర్శిని నియమించామన్నారు. అధిక జనాభా కలిగిన గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శితో పాటు 400 దరఖాస్తులకి ఒకసర్వేయర్‌ను నియమించామని పేర్కొన్నారు.

సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తయ్యేందుకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా సహకరించవచ్చన్నారు. అదేవిధంగా ఖాళీ స్థలం ఉన్న దరఖాస్తుదారులకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలో వార్డు అధికారిని, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చన్నారు.ఈపరిశీలనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌పై అక్రమ నిర్మాణాలు తొలగించాలి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణంలో ఫుట్‌పాత్, మోరీల పైన అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని సీపీ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధికారుల ను కోరారు. గురువారం 16వ వార్డు సంజయ్‌నగర్‌శాఖ సమావేశం కొడిజాల అంజమ్మఅధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు.జనగామ పట్టణంలోమెయిన్‌రోడ్‌లో ఉన్న వ్యాపార సముదాయాల్లో షాపుల యాజమాన్యాలు అక్రమంగా ఫుట్‌పాత్ లపైన నిర్మాణాలు చేపట్టి డబ్బాలు నిర్మించుకొని ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మున్సిపల్‌కమిషనర్, పోలీస్ సిబ్బంది వాటిని తొలగించాలన్నారు. హై దరాబాద్, సూర్యాపేట, సిద్దిపేట, రైల్వేస్టేషన్ రోడ్డులో, ఎస్-ఎస్ వైన్‌షాప్ సూర్యాపేటరోడ్‌లోగల డబ్బాలను తక్షణమే తొలగించాలన్నారు. వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు మోరీల పైన అడ్డుగా కట్టినటువంటి అక్రమనిర్మాణాల వల్ల వర్షపునీరు రోడ్లపై చేరిఇండ్లలోకి వస్తున్నాయని తద్వారా పట్టణ ప్రజలు అనేక రోగాల బారిన పడి అనారోగ్యాల పాలవుతున్నారు అన్నారు. కావునవెంటనే మున్సిపల్‌అధికారులు పట్టణంలో ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు కల్యాణ లింగం, బండ సౌందర్య, కళ్యాణం పద్మ, కుమ్మగొని రాజు, లక్ష్మి, అనిత, యాదలక్ష్మి పాల్గొన్నారు.

పార్టీల నాయకులతో ఎంపీడీవో సమావేశం

నవతెలంగాణ లింగాలఘణపురం



మండల కేంద్రంలో ని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ జలంధర్‌రెడ్డి అధ్యక్షత వహించగా మండలంలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక మండల ప్రజాపరిషత్, లింగాలఘణపురం కార్యాలయంలో డ్రాఫ్ట్ పోలింగ్‌స్టేషన్‌లపై అభ్యంతరాల గురించి చర్చించడానికి సమావేశంఏర్పాటు చేయగా మండలంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు హాజంరయ్యారు.ఈ సమావేశంలో ఎంపిఓ రఘురామకృష్ణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కట్కూరు మాజీ సర్పంచ్ ముసిని సునీతరాజుగౌడ్ పదవ వివాహవార్షికోత్సవం సందర్భంగా గ్రామంలోని ఆటో డ్రైవర్లకు ప్రమాద బీమా పాలసీలను తన సొంత ఖర్చులతో ఇన్సూరెన్స్ చేయించి అందించగా డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముషిని శ్రీశైలం గౌడ్, మాజీ సర్పంచ్ ముసిని ఎల్లయ్య గౌడ్, ఏనుగుల అశోక్, ఎనుగుల ఎర్ర శ్రీనివాస్, పబ్బాల రాజు, ఏనుగుల ప్రశాంత్,గుడుగుల రాజు, ఏనుగుల శ్రీనివాస్, మరికింది రాజు, ఎనుగుల ప్రవీణ్,బోయిన్ శ్రీకాంత్, రెడ్డి నరేష్, బోయ శ్రీనివాస్, తొడుపునూరి సతీష్, బేకులపల్లి రవి, మేకబొద్దు లింగం పాల్గొన్నారు.

పత్తిసాగుతో ఎర్రచెలక భూములకు వరం

ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



అధిక సాంద్రత ప్రత్తి సాగులో ఎర్ర చెలక భూములకు వరమని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్ సూచించారు. చిల్పూరు మండలం క్రిష్ణాజిగూడెంలో కేంద్రీయ ప్రత్తి పరిశోధనసంస్థ ప్రాజెక్టులో భాగంగా అధిక సాంద్రత ప్రత్తి సాగుపై రైతు శిక్షణ కార్యక్రమం ప్రొ. జయంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం, యాదాద్రి భువనగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానంపై ప్రాజెక్టు వివరాలను రైతులకువివరించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్తి సాగు విస్తరించాలన్నారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో ప్రాజెక్టు అమలులో ఉందన్నారు. ఈసాగులో మొక్కల మధ్య, వరుసల మధ్య దూరం తగ్గించి ఎకరాకు ఎక్కువ మొక్కలు విత్తడంవల్ల ఎకరానికి మొక్కలసంఖ్యను పెంచుతూ వర్షాధారంగా ఎకరానికి 9-13 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చన్నారు. ఈసాగుకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా ఎకరానికి 5వేల చొప్పున రైతు ఖాతాలో జమచేస్తుందని, ఈపథకానికి సన్నకారు రైతులు అర్హులన్నారు.

ఒకేసారి ప్రత్తి ఏరడంతో గులాబీ రంగు కాయ తొలిచే పురుగు నష్టం కూడా ఉండదన్నారు. శాస్త్రవేత్త మధుశేఖర్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తిలో వాడాల్సిన ఎరువులకు సంబంధించిన అంశాలను వివరించారు. ప్రత్తిపంట కోత అనంతరం ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని, తద్వారా పంట మార్పిడి చేయడమే కాకుండా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చని మండల వ్యవసాయాధికారి నజీరుద్దీన్ వివరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యాకూబ్, సమైక్య భారతి రైతు ఉత్పత్తిదారుల సంఘం గ్రామ ప్రతినిధులు, పరిసర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్య, వైద్యరంగాలకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే కడియం

స్టేషన్‌ఘన్‌పూర్‌కు వంద పడకల ఆసుపత్రి, మూడు పీహెచ్‌సీలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ రాష్ట్రప్రభుత్వం, సీఎంరేవంత్‌రెడ్డి విద్య, వైద్యానికే పెద్దపీట వేస్తున్నారని, ప్రత్యేక చొరవతో వైద్య సేవలు విస్తరింపజేయాలనే ఆలోచనతోనే నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించుకోబోతున్నామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలం మల్కాపూర్ పిహెచ్‌సీలో నూతన అంబులెన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కడియం పాల్గొని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్‌ప్రభుత్వం వైద్యసేవలు మెరుగుపరిచిందన్నారు. 681మంది వైద్యుల ఎంపికతో నియామక పత్రాలు అందించిందన్నారు. గ్రామీణప్రాంత ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసేవలు మెరుగుపరచడమే కాకుండా, వైద్యుల కొరత తీర్చిందన్నారు. రోగులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించారని, పారామెడికల్, లాబోరేటరీలు, ఆరోగ్య పరీక్షలు జరుగుతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో జఫర్‌గడ్ మండలంలో డయాలసిస్ కేంద్రం ఉందని, డివిజన్ కేంద్రంలో కూడా ఏర్పాటు చేసుకుంటామని పేర్కొన్నారు.

నియోజక వర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి కావాలని ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డితో పలుమార్లు ప్రతిపాదించగా మంజూరైందని, త్వరలోనే రూ.45 కోట్లతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించుకోబోతున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో తొమ్మిది పీహెచ్‌సీలు ఉన్నాయని, చిల్పూరు, పెద్దపెండ్యాల, కంచన పల్లి అదనంగా 3 పీహెచ్‌సీలు రాబోతున్నట్లుగా తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే నా ఏజెండా అని అన్నారు. ఈఏడాది పాలనలో రూ.750కోట్ల అభివృద్ధి పనులకు



జీవోలు తీసుకొచ్చానని జనవరిలో సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకోబోతున్నట్టు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్‌పాలనలో నియోజకవర్గం అభివద్ధి జరగలేదని విమర్శించారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గాన్ని మరింత అభివద్ధి చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్యశిరీష్ రెడ్డి, ఆర్డీఓ డీఎస్ వెంకన్న, తహశీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ శంకర్ నాయక్, జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ సుధీర్ కుమార్, పీఓఎంహెచ్ఎన్ డాక్టర్ రవీందర్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ కుశాలి, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు పోలేపల్లి రంజిత్ రెడ్డి, ఎఎంసి డైరెక్టర్ మాదిరెడ్డి యశ్వంత్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు లింగారెడ్డి, కొంగరి రవి, రుప్లా నాయక్, సుధాకర్, అధికారులు, నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

14న డైట్, కాస్మోటిక్స్ చార్జీలపెంపు ప్రారంభోత్సవం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్ హెచ్ఎంలను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి ఎంఈఓలు, వసతిగృహాలవార్డెన్‌లు,హెచ్ఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40శాతం డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈనెల 14న జిల్లాలోని 66 విద్యాసంస్థల్లో పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ముఖ్య అతిథిచే పాఠశాలల పర్యవేక్షణ, 12 నుంచి 12:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు/విద్యార్థులతో ముఖాముఖి ఉంటుందని, 12:30 నుంచి 1 వరకు డైట్ ప్లాన్ బ్యానర్, హ్యాండ్ బుక్ ఆవిష్కరణ, ముఖ్య అతిథి స్పీచ్ ఉంటుందని తగినఏర్పాట్లను సమన్వయంతో చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని, ఇందుకు అనుగుణంగా ప్రజాప్రతినిధులకు, విద్యార్థినీవిద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలపై ప్రత్యేక దృష్టిసారించిందని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించుటకు కృషి చేస్తోందన్నారు.

పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత దిశగా కృషి చేయాలి

విజయోస్తు కార్యక్రమంలో భాగంగా వచ్చే పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని, స్టడీ అవర్స్ లో అన్ని సబ్జెక్టులపై పూర్తిస్థాయిలో విద్యార్థులచే సాధన చేయించాలని, ప్రతిరోజూ స్లిప్ టెస్ట్ లను నిర్వహించాలని, ఏదైనా సబ్జెక్టులో బలహీనంగా ఉన్న విద్యార్థులపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గణితం, హిందీ ముఖ్యంగా తెలుగు సబ్జెక్టుల్లో వారు రాణించేందుకు అదనపుకృషిచేయాలని, క్రమబద్ధంగా షెడ్యూల్ తయారు చేసుకోవాలని సూచించారు.



ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత చర్యలు విధిగా పాటించాలి

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతను సరైన విధంగా నిర్వహించాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, వంట సరుకులు, వండే విధానం, వంట పదార్థాలలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనుల నేపథ్యంలో డిసెంబర్ 31 లోగా మిగిలిన పాఠశాలల్లో గల పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

బాలికా సాధికారత క్లబ్‌లో గ్రీవెన్స్ బాక్స్ ఉండాలి

అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలికా సాధికారత క్లబ్ లను ఏర్పాటు చేయాలని, వాటిలో గ్రీవెన్స్ బాక్స్ ఉండాలని, పోలీసు, సంక్షేమం, లీగల్ సెల్, ఇద్దరు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కమిటీ ఉంటుందని, అందులో ఈ గ్రీవెన్స్‌లో వచ్చే సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, సంక్షేమ పాఠశాలలఅధికారి విక్రమ్, ట్రైబల్,బీసీ,సంక్షేమ,మైనారిటీ పాఠశాలల ప్రిన్సిపాల్స్, వార్డెన్లు, ఎంఈఓలు, హెడ్‌మాస్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి : ఝాన్సీరెడ్డి





నవతెలంగాణ-పాలకుర్తి

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకొని తండాలను అభివద్ధి చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి కార్యకర్తలకు సూచించారు. తండాబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని దుబ్బ తండా ఎస్సీగ్రామంలో నిర్వహించిన తండాబాటకార్యక్రమంలో ఝాన్సీరెడ్డి తండా వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్ పథకాల అమలుతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సుమారు 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. తండాలను అభివద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కత నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజనులు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని, గిరిజనుల రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

రాబో స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేయాలని సూచించారు. కార్యకర్తలందరిని కంటికి రెప్పల కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. తండాల్లో నెలకొని ఉన్న సమస్యలను గుర్తించి, పరిష్కరించేందుకు తండా బాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. తండాల్లో ఉన్నసమస్యలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. రూ.2 లక్షలకు పై ఉన్న రైతులకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రైతులు ఆందోళన చెందరాదని, రైతులను రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు.

సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత రెండు నెలల క్రితం వేదిక ప్రమాదంలో గాయపడి కోలుకున్న ఝాన్సీ రెడ్డి సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గాయాల పాలైన తాను త్వరగా కోలుకోవాలని నియోజకవర్గ ప్రజలు కుల మతాలకతీతంగా పూజలు చేశారని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గం ప్రజల క్షేమం కోసం పూజలు నిర్వహించానన్నారు.

మాజీ కోఆప్షన్ సభ్యులు నజీర్‌కు పరామర్శ

అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి.నజీర్‌ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియా మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కష్ణమూర్తి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ ఆదినారాయణ, దేవస్థాన మాజీ డైరెక్టర్ లోనే శ్రీనివాస్, మాజీ సర్పంచులు వీరమనేని యాకాంతరావు, భూక్య యాకూబ్ నాయక్, ఉప సర్పంచ్ బానోతు కిషన్ నాయక్, మారం శ్రీనివాస్, తొర్రూర్ సొసైటీ వైస్ చైర్మన్ బానోతు రామ్ ధన్ నాయక్, నాయకులు పెనుగొండ రమేష్, భూక్య రాజన్న నాయక్, గుగులోతు నరసింహ నాయక్, ఐలమ్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పసులాది యాకయ్య, ఏలూరి యాకన్న, కసిరబోయిన కష్ణమూర్తి, గుగులోతు బాలు, బొందుగుల కొండయ్య, బానోతు రవి, భూక్య భాస్కర్ తండా పెద్దలు పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచుకోని బేతోలు

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ మండలంలోని బేతోలు గ్రామం మున్సిపాలిటీలో విలీనమైనప్పటికీ ఆగ్రామ సమస్యలు పట్టించుకునే నాధుడే లేడని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న రీతిలో ఉందని సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అన్నారు. రోజున ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటి ఇంటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డు బేతోలులో సీపీఐ(ఎం) పార్టీ వార్డు ఇన్‌ఛార్జ్ ఎండీ.రజాక్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రజా సమస్యల సర్వే నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామం నుండి మున్సిపాలిటీగా మారినప్పటికీ వార్డు పరిధిలో ఇప్పటికి సమస్యలు అప్పటిలాగే ఉన్నాయని ఎటు చూసినా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని, కనీసం నడవడానికి సీసీ రోడ్లు లేవని, సైడ్ డ్రైనేజ్ లేదని సీసీ రోడ్లు లేక ప్రజలు నడవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు భూక్య రాజేష్ బాబుమియా, లీల, పార్వతి, కవిత, కృష్ణ, పద్మ, రమణ, పండు, విజయ పాషా, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే

నవతెలంగాణ-మహబూబాబాద్



అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, మాజీ వార్డు కౌన్సిలర్ చాగంటి భాగ్యమ్మలు కోరారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలో 30వ వార్డులోని గుండ్లకుంట కాలనీలో సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన కోసం సీపీఐ(ఎం) ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈసభకు సీపీఐ(ఎం) పార్టీ పట్టణ నాయకులు చీపిరి యాకయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ(ఎం) వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, మాజీ వార్డ్ కౌన్సిలర్, సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యురాలు శాగంటి భాగ్యమ్మలు మాట్లాడుతూ దళిత కాలనీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయని, దళిత కాలనీల అభివృద్ధి కోసం కేటాయించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా కాలనీల అభివృద్ధికి వినియోగించాలని, సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించడంతో అభివృద్ధికి నోచుకోకుండా కాలనీలు ఉన్నాయన్నారు. దళిత కాలనీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ శాఖ కార్యదర్శి పూల సురేష్, కందుకూరి రాంబాబు, హనుమంతరావు నగర్ కాలనీ శాఖ కార్యదర్శి మాదాసు రాజు, సీఎపి(ఎం) పార్టీ సీనియర్ సభ్యులు గుడ్ల భిక్షపతి, పిట్టల ఉపేందర్, సుర్ణపు ముత్తయ్య బేతమల్ల వెంకటాద్రి, పార్టీ సభ్యులు తలారి శైలజ, దుడ్డెల సుజాత, పాక మౌనిక, పాక పెద్ద మౌనిక, చేరాల రాజేశ్వరి, దుడ్డెల యుగంధర్, దాసరి శ్రీను, తప్పెట్ల ఉపేందర్, భూక్య నాగేష్, మాదాసు శ్రీను, కత్తి పాషా, తీగల ఇద్దయ్య, చేపూరి సాగర్, బొల్లంపల్లి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే

నవతెలంగాణ-ఇనుగుర్తి



ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పార్టీ నాయకులు గురువారం సర్వే నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని నాలుగు, ఐదు వార్డు నుండి ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని ఇంటింటికి తిరిగి సర్వే చేపట్టారు. ఈ సర్వేలో అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం, పింఛన్ సౌకర్యం, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం, విద్యుత్ దీపాలు లేకపోవడం సమస్యలు వారు ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని వారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య, టౌన్ కమిటీ కార్యదర్శి ఆవుల వెంకన్న, సభ్యులు బండి సత్యం, ఆవుల ఉప్పలయ్య, పేశెట్టి ఉప్పలయ్య, ఎస్కే.అమీర్, మట్టపల్లి నరసయ్య, అనిల్, మల్లె పాక యాకయ్య, తోట యాకమ్మ, ఆరేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారిణి దయ్యాల భాగ్యకు సన్మానం..





నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రానికి చెందిన దయ్యాల భాగ్య త్రో బాల్‌లో జాతీయ క్రీడాకారిణి ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడంతో గూడూరు కాంగ్రెస్ పార్టీ , టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఘనంగా గురువారం సన్మానించారు శాలువలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ.యాకూబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ నునావత్ రమేష్, పెసరి శివ, కన్నబోయిన వెంకన్న, కుమారస్వామి మండల మల్లేష్‌లు పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, సీనియర్ నాయకులు కటార్సింగ్ టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి రహీం పాషా, మాజీ టౌన్ అధ్యక్షులు ఎదునూరి వెంకన్న, సొసైటీ డైరెక్టర్ ఎడ్ల రమేష్, మండల ఉపసర్పంచ్ ఫోరం మాజీ అధ్యక్షులు వల్లపు నాగరాజు, టౌన్ ప్రధాన కార్యదర్శి తండా శ్రీహరి గౌడ్, రైతు సమన్వయ సమితి సంపంగి రామన్న, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్, టౌన్ ఉపాధ్యక్షులు బొంత రామన్న, టౌన్ సహాయ కార్యదర్శి మండల కుమార్ తంగళ్ళపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ..

నవతెలంగాణ కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలంలోని, ఎరువులు పురుగుమందుల, దుకాణాలను, మహబూబాద్ జిల్లా వ్యవసాయ, అధికారి ఎం.విజయనిర్మల మండల వ్యవసాయ అధికారి వెంకన్నతో కలిసి పలు ఎరువుల, విత్తన దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల డీలర్లు, విధిగా స్టాక్ రిజిష్టర్లు, బిల్ బుక్కులు, ఇన్వాయిస్‌లు మేయింటెన్ చేయాలని వారు తెలిపారు. నియమ, నిబంధనలు పాటించని డీలర్లపై, ఎరువులు, విత్తన పురుగుమందుల చట్టం ప్రకారం శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

నవతెలంగాణ -మరిపెడ

పేదలకు వరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న చెక్కులని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే.తాజోద్దీన్ అన్నారు. గురువారం మాకుల తండా, దేశ్య తండ, బోడా అమ్రు తండా, ఆర్లగడ్డ తండా, కార్గిల్ సెంటర్, చొక్ల తండాలో సుమారు 12 మంది లబ్ది దారులకు లబ్దిదారుల ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు రవికాంత్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ సురేష్, నాయకులు బాణోతు చిన్న, బాధావత్ వెంకన్న, బోడ రవి, బానోతు రాంబాబు, బనోత్ నరేష్, జాటోతు లక్ష్మణ్, లునావత్ నరేష్, రవి, శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాట్రపల్లి ప్రజలకు అందని సంక్షేమ పథకాలు: సీపీఐ(ఎం)

ఆన్‌లైన్ చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం, కాట్రపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధ్యయనం చేశారు. ఈసందర్భంగా మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ కాట్రపల్లి గ్రామంలో సర్వే సందర్భంగా ప్రజలకు జీరో కరెంట్ బిల్లులు రావడంలేదని, ఆన్‌లైన్ చేయకపోవడం వల్ల వారు నెలానెలా బిల్లులు కడుతున్నామని ఉచిత విద్యుత్ పథకం వర్తించడం లేదని, 10 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఇండ్లు రాలేదని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, కొత్తగా పెళ్లిళ్లు అయి రేషన్ కార్డులు రాక, ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావడంలేదని, పెన్షన్ల కోసం దరఖాస్తు పెట్టుకున్న వారికి పెన్షన్లు ఇవ్వాలని తెలిపారు..ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని, ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సోమరపు ఎల్లయ్య అల్బుగొండ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలలో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈనెల 14న శనివారం జిల్లాలోని 125 విద్యా సంస్థలలో పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈకార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని, అందుకు అనుగుణంగా విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని, విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన ఆహారం అందిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించుటకు కృషి చేస్తుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రతి హాస్టల్ కి ఒక అధికారిని నియమించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ప్రణాళిక ప్రకారం విద్యార్థుల యొక్క స్థితిగతులను తెలుసుకుంటూ అందిస్తున్న సౌకర్యాలను తనిఖీ చేస్తూ ఉన్నామని తెలిపారు. జిల్లాలో పక్కా ప్రణాళికతో ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈసమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, (రెవెన్యూ) కె.వీరబ్రహ్మచారి, జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సైదా నాయక్, సీపీవో సుబ్బారావు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, డీపీవో హరిప్రసాద్, అన్ని మండలాల నుండి వచ్చిన ప్రిన్సిపాల్స్, వార్డెన్లు, ఎంపీఓలు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం.. ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేయాలి..

యువతకు ఉపాధి కల్పించాలి.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్.

నవతెలంగాణ -కురవి



బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేసి జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఈవిషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు తెలిపారు. ప్రజా సమస్యల అధ్యయనం సందర్భంగా రాజోలు గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేను మండల కార్యదర్శి మలేడి కోటయ్యతో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆకుల రాజు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కిషన్ రెడ్డి చేసిన ప్రకటన ప్రజలను పకదోవ పట్టించే విధంగా ఉందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ విభజన చట్టంలో పేర్కొన్నారని కానీ దానిని ఏర్పాటు చేయడంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని చేసిందని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా దాని పట్ల సరియైన శ్రద్ధ చూపడం లేదన్నారు. బుధవారం పార్లమెంట్ సమావేశాల సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశాలు లేవని చెప్పడం అనేది బిజెపి ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనమన్నారు. గతంలో ఇక్కడ ఇనుప ఖనిజ నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం నివేదిక సమర్పించిందని అయినా దానిని పక్కనపెట్టి ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించడం లేదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకపోతే రాబోయే కాలంలో సీపీఐ(ఎం) పార్టీ మిలిటెంట్ పోరాటానికి సన్నద్ధం అవుతుందని వెల్లడించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లాలో పలు అధ్యయన బృందాల ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసర్వేల ద్వారా వచ్చిన సమస్యలపై రాబోయే కాలంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఈసందర్భంగా రాజు తెలిపారు. ఈ సర్వే కార్యక్రమంలో రాజోలు గ్రామ కార్యదర్శి నాళం వెంకన్న, మండల కమిటీ సభ్యులు రాయల మనోహర్, నాయకులు ఎస్కే.మల్సూర్, గొల్లపల్లి కృష్ణ, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారంలో.. ఉక్కు పరిశ్రమను నిర్మించాలి..



సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్

నవతెలంగాణ-బయ్యారం:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బాధ్యతారహిత్య ప్రకటనలు మాని పునర్విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో భాగంగా సర్వే బృందంతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సర్వేలో ప్రజలు పలు సమస్యలను బృందం దష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పునర్విభజన చట్టంలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తామని స్పష్టంగా ప్రకటించి పది సంవత్సరాలు గడిపి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టలేమని కేంద్ర మంత్రి ప్రకటించడం ప్రజల్ని మోసం చేయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యతారహితమైన ప్రకటనలు మాని బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నిర్మించాలని లేనిఎడల ప్రజా ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు మాట్లాడుతూ కొత్తపేట ప్రాంతంలో మంచినీటి, సైడ్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల సమస్యలతో పాటు, పెన్షన్లు, ఇండ్లు వంటి ఇతర సమస్యలను ప్రజలు తమ బృందం దష్టికి తీసుకువచ్చారని తెలిపారు. మండల వ్యాప్తంగా సర్వే పూర్తి అయిన తర్వాత ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు వల్లాల వెంకన్న, బల్లెం ఆనందరావు, కడారి విజయ, మంద దేవదానం, ఇర్రి భిక్షం, పప్పుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రామన్నగూడెం ఇండ్ల స్థలాల లబ్ధిదారులకు భూపంపిణీ చేయాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా వినతి పత్రం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గతంలో నిరుపేదలకు పట్టాలు ఇచ్చిన ప్రతి లబ్దిదారునికి ఇళ్ల స్థలాలు తక్షణమే కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గునిగంటి రాజన్న ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గ్రామస్తులతో కలిసి సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కొంత సేపు ధర్నా నిర్వహించి తహసిల్దార్ కుడిచింతల రాజుకు గురువారం వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులుతో కలిసి మాట్లాడుతూ మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గతంలోనే 1998వ సంవత్సరం అప్పటి ప్రభుత్వ హాయంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం భూమిని కొనుగోలు చేయడం జరిగిందని, రామన్నగూడెం గ్రామంలో నిరుపేదలను గుర్తించి ఆ రోజుల్లో 60 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వపరంగా పట్టలు ఇచ్చి కాగితాలకే పరిమితం చేసి ఆ భూమిని పంపిణీ చేయడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. ఇళ్లస్థలాల భూమి ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించినా స్థానిక రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం సరైందికాదన్నారు. తక్షణమే భూ అక్రమన చేసిన వ్యక్తిని రెవెన్యూ అధికారులు తక్షణమే తొలగించాలని, ఆభూమిని తహసీల్దార్ కార్యాలయం నుంచి పొందిన పట్టా కాగితం కలిగిన ప్రతి ఒక్కరికి పంపిణీ చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు, నాయకులు బాబుగౌడ్, లబ్ధిదారులు నరసయ్య, మైస రాములు, బండి సోమయ్య, సైదమ్మ, జయమ్మ ప్రభాకర్, పద్మ వెంకటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12వేల గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న 60 వేల మంది సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని, గ్రామపంచాయతీ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న హైదరాబాద్‌లో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూరులో గురువారం చలో హైదరాబాద్ సన్నాక సమావేశం టీయూసీఐ ఆఫీసులో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాడియ బీకు, మండల అధ్యక్షుడు గుండాల సోమనరసయ్య, సహాయ కార్యదర్శి బుచ్చి లింగం, తండా లింగమూర్తి, కోశాధికారి బందు రాము, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులకు పీఆర్‌టీయూ మద్దతు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీసు ప్రాంగణం దగ్గరలో గత వారం రోజులుగా జరుగుతున్న ఎస్-ఎస్ఎ (సమగ్ర శిక్ష ఉద్యోగుల) డిమాండ్స్ కొరకు జరుగుతున్న దీక్ష శిబిరాన్ని గురువారం పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ సందర్శించి మద్దతు పలికారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా విద్యా శాఖలోని ఎస్ఎస్ఎలో వివిధ విభాగాల్లో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు 19,350 ఉన్నారని వీరిని ఇప్పుడు ఉన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెగ్యులర్ చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని, ఆర్టికల్స్ 39 డి ప్రకారం సమాన పనికి సమాన వేతనం అయిన ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్షణ ఉద్యోగుల సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న, ప్రధాన కార్యదర్శి రవి,14 మండలాల స్పెషల్ ఆఫీసర్లు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో పాటు వివిధ విభాగాల ఇన్‌చార్జ్‌లు ఖాదర్ ప్రభాకర్, గణేష్, అనిల్ భిక్షపతి, రామ సరస్వతి, రాజేశ్వరి, సుధాకర్ సంపత్, బావుసింగ్‌లు పాల్గొన్నారు.

గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్-163 బీఎన్ఎస్ఎస్ అమలు

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రూప్ -2 రాత పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్-2023 సెక్షన్ అమలు చేసి పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహణ జరిగేలా 21 పరీక్ష కేంద్రాలకు మొత్తం 7680 మంది హాజరు కానున్నారని, ఎస్పీ సుధీర్ రామనాథ్‌కేకన్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా పరిధిలో డిసెంబర్ 15,16 తేదీలలో జరిగే టీజీపీఎస్సీగ్రూప్-2 పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. డిసెంబర్ 15 నుండి 16 వరకు జిల్లావ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్- 2 పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15న ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6గంటల వరకు ఆంక్షలు అమలులో ఉంటాయన్నారు.

ఈనెల 14న జాతీయ మెగాలోక్ అదాలత్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఈనెల 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. ఈసందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుందని తెలిపారు.. రాజీయే రాజమార్గమన్నారు. జ్యుడిషియల్ డిపార్టుమెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

రూ.7 లక్షల ఆస్తి పన్నుకు కేవలం రూ:10 వేలు వసూలు..!

నష్ట పోయిన సొమ్ము వెంటనే రికవరీ చేయాలి

సీపీఐ(ఎం)మండల నాయకులు బాణాల రాజయ్య



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపల్ అధికారుల వైఖరి కడు ఆక్షేపనీయంగా ఉన్నదని సీపీఐ(ఎం) మండల నాయకులు బాణాల రాజన్న అన్నారు. మండల కేంద్రంలో గురువారం సీపీఐ(ఎం)క్మి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరిపెడ మున్సిపాలిటీ లో గతంలో పనిచేసిన అధికారులు చేసిన నిర్వాకంతో మున్సిపాలిటీ భారీగా నష్ట పోయిందని రాజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మరిపెడ పట్టణ కేంద్రంలో ఎకరాల్లో విస్తరించిన గత 30 ఏండ్లుగా నడుస్తున్న ప్రైవేట్ విద్య సంస్థ దగ్గర లక్షల్లో ఉండాల్సిన ఆస్తి పన్నుకు నామ మాత్రంగా ఏడాదికి రూ.10 వేల ం చొప్పున వసులు చేస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి భారీగా గండి కొడుతూ దుశ్చర్యలకుపాల్పడ్డారు. పేదల నివాసాలకు మాత్రం నిబంధనలకు అనుగుణంగా కొలతలు వేసి అధిక పన్నులు వసులు చేస్తున్నారు. ఈవిధమైన చర్యలతో జరిగిన నష్టాన్ని సదరు వ్యక్తుల నుండి వ్యవస్థల నుండి రికవరీ చేయాలని డీమాండ్ చేశారు. లేనిఎడల సిపిఐ (ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని ఆయన మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు స్థానిక ప్రజలు పెంద్ర రాము, గుండెలి గణేష్, వాడపల్లి చిన్న, ఓర్సు మల్లయ్య, బానోత్ కిషన్, పెంద్ర నాగన్న పెంద్ర ఏసు, కోటినాయక్, సోమన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

తాళ్ళ ఉకల్‌లో..

మరిపెడ మండలంలో తాళ్ల ఉకల్ గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ చేపట్టిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో మండల నాయకులు పుల్లూరు దేవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సర్వే ద్వారా సేకరించి సమస్యల పరిష్కారం కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో లంజ పెళ్లి లచ్చయ్య, పద్మ, ఉప్పలమ్మ, తప్పెట్ల సోమయ్య, తప్పెట్ల వెంకటయ్య, మట్టే చంద్రయ్య, తప్పెట్ల రమేష్ తప్పెట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాంపురంలో..

మరిపెడ మండలంలో రాంపురం గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ ఇంటింటి సర్వే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పాల్వాయి రామన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్పందించకపోతే ప్రజల్ని సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో బందు కృష్ణ, కొమ్ము, వరదయ్య, వీసంపెల్లి నరేష్, వీసంపెల్లి ఉమేష్, బంధు గురువయ్య, పొడుపు గంటి వెంకన్నలు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

నవతెలంగాణ-గార్ల:

త్వరలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎంపీడీవో మంగమ్మ రాజకీయ పార్టీలను కోరారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మండల రాజకీయ పార్టీల నిర్వహించిన సమావేశం లో మాట్లాడారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని 20 గ్రామ పంచాయతీలలో మొత్తం 184 పోలింగ్ బూత్‌లు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈసమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, ధనియాకుల రామారావు, గంగావత్ లక్ష్మణ్ నాయక్, జడ సత్యనారాయణ, కట్టె బోయిన శ్రీనివాస్, జి.సక్రు, అలువాల సత్యవతి, గిన్నారపు మురళీతారక్ తదితరులు ఉన్నారు.

సిలిండర్ల దొంగతనాల కేసులో వ్యక్తి రిమాండ్



నవతెలంగాణ-మహదేవపూర్

సిలిండర్ల దొంగతనాల కేసులో ఓ వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై కే పవన్‌కుమార్ గురువారం తెలిపారు. మహదేవపూర్ గ్రామం పోచమ్మ వాడ లోని అడప లక్ష్మీనారాయణ ఇంట్లో సిలిండర్లు దొంగతనానికి గురయ్యాయని ఈనెల 10న ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న మహదేవపూర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మహదేవపూర్ గ్రామానికి చెందిన చీలం పవన్ కుమార్‌ను నిందితుడిగా గుర్తించి విచారించగా నేరం ఒప్పుకున్నాడు. గురువారం చీలం పవన్ కుమార్‌ను అరెస్టు చేసి, అతని వద్ద ఉన్న మొత్తం ఆరు గ్యాస్ సిలిండర్లను రికవరీ చేసి కోర్టు ముందు హాజరపరచగా రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు జంపన్న



నవతెలంగాణ - ములుగు

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లో ఆమె స్వగృహంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జాగృతి పునర్నిర్మాణ బలోపేతానికి కృషి చేస్తున్న కవితకు కృతజ్ఞతలు తెలిపారు. జాగృతి బలోపేతానికి రాష్ట్ర వ్యాప్తంగా తమవంతు కృషి చేస్తామని, ములుగు జిల్లా నియోజకవర్గ స్థాయిలో జాగృతిని గ్రామ గ్రామాలలో బలపడేలా పాటుపడతామని జంపన్న అన్నారు. కవిత స్పందిస్తూ జంపన్న చారిటబుల్ ట్రస్ట్ కార్యక్రమాలు బాగున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర నాయకులు నలమాస శ్రీకాంత్ గౌడ్, గుండారపు రాజు, బాదావత్ రాజ్ కుమార్, సంతోష్ కుమార్,రాజేందర్, యాదగిరి నరసింహ రెడ్డి, అఫ్జల్ పాషా, గణేష్ గౌడ్, నవీన్ యాదవ్,రామి రెడ్డి ,కన్నెబోయిన విక్రమ్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, ఏంపల్లి రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం....

- ప్రజాపాలనలో అందిన దరఖాస్తులు **10,471**
- పరిశీలన మొదలు కావడంతో పేదల్లో ఆశలు
- ప్రత్యేక ఆప్‌లో నమోదు

నవతెలంగాణ-మల్హర్ రావు

సొంత గూడు కోసం ఎదురు చూస్తున్న లబ్దిదారుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కార్యాచరణ మొదలైంది. ప్రజాపాలన సభల్లో అందిన దరఖాస్తుల ఆధారంగా బుధవారం నుంచి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ప్రారంభించారు. మండల వ్యాప్తంగా అందిన 10,471 దరఖాస్తుల ఆధారంగా ప్రజల స్థితిగతులను పరిశీలించి మొబైల్ యాప్‌లో గ్రామ కార్యదర్శులు పొందుపరుస్తున్నారు. దరఖాస్తుదారులకు సొంత జాగా ఉంటే ఫొటో తీసి అప్ లోడ్ చేస్తున్నారు. కాగా అర్హతల ఆధారంగా లబ్దిదారులను గుర్తించి ఇళ్ల కేటాయించి లబ్దిదారులకు నాలుగు దశల్లో నగదు కేటాయింపులు చేస్తారు. కొన్నేళ్లుగా ప్రభుత్వాలు పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని చెబుతున్నాయి. కొందరికి డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయించినా పలు అడ్డంకులతో పూర్తి స్థాయిలో అర్హులందరికీ లబ్ది జరగలేదు. దీంతో పేదలు అద్దె ఇళ్లు, పూరిగుడిసెల్లో గడుపుతున్నారు. వచ్చే నాలుగేళ్లలో ప్రతీ పేదకు ఇల్లు కేటాయిస్తా మని ప్రభుత్వం ప్రకటించడమే కాక తొలిదశలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు, తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించింది. ఈనేపథ్యంలో సర్వే మొదలవడంతో దరఖాస్తు దారుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక కోసం అధికారులు మండలవ్యాప్తంగా బుధవారం నుంచి సర్వే మొదలు పెట్టగా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శు లు పాల్గొంటున్నారు. ఈ నిబంధనలను మేరకు ఎక్కడా పొరపాట్లకు తావు లేకుండా వివరాల సేకరణ, యాప్లో నమోదుపై ఉద్యోగులకే శిక్షణ ఇచ్చారు. ఈమేరకు ఆధార్, రేషన్ కార్డుల నంబర్లను సరిచూసుకుంటూ సొంత స్థలం ఉందా, అద్దెకు ఉంటున్నారా అని ఆరా తీయడమే కాక సొంత స్థలం ఉంటే డాక్యుమెంట్లను పరిశీలించి స్థలం ఫొటోతో వివరాలను మొబైల్యాప్లో అప్లోడ్ చేయడం మొదలైంది. కాగా, ఈనెల 20వ తేదీ వరకు దరఖాస్తుల ఆధారంగా సర్వే పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.



పదేళ్లుగా ఎదురుచూస్తున్నాం

మాది మొదటి నుంచి నిరుపేద కుటుంబం. మాకున్న ఇంటి స్థలంలో చిన్నపాటి పూరిల్లు వేసుకొని ఉంటున్నాం వర్షం వస్తే పరదాలు కప్పుకొని బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న పరిస్థితి గత ప్రభుత్వంలో పదేళ్లుగా డబుల్ బెడ్రూమ్ ఇల్లు కోసం ఎదురు చూశాం రాలేదు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం కరుణించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆశపడుతున్నాం.

-మల్లెవెన లక్ష్మయ్య తాడిచెర్ల



'విద్యార్థుల్లో మానసిక సమస్యలపై అవగాహన'

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని నివారించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన టెలి మానస్ ప్రోగ్రాం ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ప్రముఖ సైకాలజిస్ట్ మనోజ్ కుమార్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలు అంటే భయపడకుండా ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి, అధ్యాపకులు , కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా 'సీఎం కప్' !

ఆన్లైన్లో నమోదు చేసుకోలేక ఆటలకు దూరం

క్రీడాకారులను ప్రోత్సహించడంలో పీడీల నిర్లక్ష్యం



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో సీఎం కప్ క్రీడలు మొక్కుబడిగా నిర్వహిస్తున్నారు. ఒక్కరో జులో ఆటలు పూర్తి కాగా రెండోరోజు ఆటలు లేకుండా పోయాయి. అధికా రులు మూడు రోజుల ప్రణాళిక వేయగా, ఒక్కరోజుకే పరిమితమయ్యాయి. మండలంలో 15 గ్రామ పంచాయతీలున్నాయి. ఐదు ఉన్నత పాఠశాలలు, 27 ప్రాథమిక పాఠశాలలు,ఒక ఆదర్శ పాఠశాల,ఒక కస్తూరిబ్బా ఆశ్రమ పాఠ శాల, ఒక జూనియర్ కళాశాల, మొత్తం రెండు వేలకు పైగా విద్యార్థులు ఉ న్నారు. కాగా ప్రభుత్వం సీఎంకప్ గ్రామ స్థాయి, మండల స్థాయిలో పాల్గొనే క్రీడాకారులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని నిబంధన పెట్టింది. ఈ విషయాన్ని ప్రచారం లేకపోవడంలో కొందరు పీడీ, పీఈటీలు నిర్లక్ష్యం చేశా రు. దీంతో క్రీడాకారులు ఆన్లైన్ ఎంట్రీ చేసుకోలేక సీఎం కప్ క్రీడల్లో పాల్గొనే అవకాశం లేకుండా పోయింది. మండల కేంద్రంలో అధికారులు సీఎం కప్ క్రీడలను ప్రారంభించగా,మిగతా గ్రామాల్లో క్రీడాకారులు మాత్రమే కబడ్డీ, వాలిబాల్ పోటీల్లో పాల్గొన్నారు. ఒక్కరోజు లోనే క్రీడలు అన్ని ముగిశాయి.

మండలం నుంచి ఒక్కరూ లేరా..?

మండల కేంద్రమైన తాడిచెర్ల పెద్ద పంచాయతీ. ఉన్నత పాఠశాల ఉంది. కానీ సీఎం కప్ పోటీల్లో ఒక్కరూ కూడా రాలేదు. దీనికి కారణం పాఠ శాల పీడీ (ఫిజికల్ డైరె క్టర్) సరిగ్గా స్పందించక పోవడం అని యువకులు అంటున్నారు. సీఎం కప్ తో పాఠశాలకు సంబంధం లేని గ్రామస్తులే ఆన్లైన్ చేసుకొని ఆడాలని పీడీ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పినట్లు విద్యార్థులు తెలిపారు.

ఆన్లైన్ నమోదుతో తంటాలు

క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్న నిబంధన ఉండటంతో విద్యార్థులు సీఎం కప్ పోటీల్లో ఆడలేకపోయారు. ఆన్లైన్లో వచ్చే లింక్లు క్లిక్ చేస్తే ఎక్కడ సైబర్ వలలో చిక్కుకుంటామోనని మొబైల్ ఫోన్లో ఎంట్రీ చేయలేదు. మీ సేవా లేదా ఇతర ఆన్లైన్ కేంద్రా లకు వెళ్లాలంటే ఖర్చుతో కూడుకున్న పని, సమయం ఎక్కువ అవుతుందని అందుకే క్రీడలకు దూరంగా ఉ న్నట్లు వారు చెపుతున్నారు. గతంలో ఎస్‌జీఎఫ్ క్రీడల్లో పాఠశాల బోనాఫైడ్తో పాల్గొనేవారు. వారంపాటు పోటీలు జరిగేవి. కాగా సీఎం కప్ క్రీడాపోటీలు మొక్కుబడిగా జరిగాయని విద్యార్థులు, యువకులు అంటున్నారు.

ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేత



నవతెలంగాణ-మహదేవపూర్

సీఎం కప్ క్రీడా పోటీల విజేతలకు మండల కేంద్రంలో ప్రశంస పత్రాలు, మెమోంటోలు అందజేశారు. మండలస్థాయిలో జరిగిన బాలుర, బాలికల వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడా పోటీలలో గెలుపొందిన టీం సభ్యు లకు గురువారం ప్రశంసా పత్రాలు, షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ మండల ప్రత్యేక అధికారి వీరభద్రయ్య, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రకా ష్ బాబు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఈటీలు, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్, రమేష్, సృజన్, దామోదర్, అంజలి, సమ్మయ్య, కల్పన, గాయత్రి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


వ్యాధుల పట్ల అవగాహన



నవతెలంగాణ- మహదేవపూర్

పలిమెల మండలాల పరిధి అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వివిధ రకాల వ్యాధులు, ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు, టీబీని ర్మూలణ పట్ల అన్ని సబ్ సెంటర్లల సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. డాక్టర్ కళ్యాణి పాల్గొని మాట్లాడారు. ప్రతి సబ్ సెంటర్‌లో గ్రామాల వారీగా 30 సంవత్సరాలు పైబడిన వారందరూ ఏమైనా అనారోగ్య సమస్యలుంటే నమోదు చేసుకుని ఆప కార్డు జనరేషన్ చేసి ఇవ్వాలన్నారు. గర్భిణులు, పిల్లలకు మెరుగైన సేవలు అందించాల న్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలయ్యేలా అవగాహన కల్పించాలని అన్నారు. రెండు వారాలకు మించి జ్వరం, దగ్గు, రాత్రిపూట జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలుంటే వెంటనే క్షయ నిర్ధారణ పరీక్షలు చేయాలని, ప్రతి సోమ, గురువారాల్లో పీహెచ్‌సీకి వచ్చేలా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్ఓ సోనాజీ, హెల్త్ సూపర్వైజర్ మసుక్ అలి హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, స్టాఫ్ నర్సులు, ఏఎస్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకృష్ణాపూర్ వి గ్రామానికి చెందిన ఎడ్ల పోశాలు, వెలిశాల గ్రామానికి చెందిన పోతుగంటి అమ్మాయి ఇండ్లు ప్రమాదవశత్తు షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయాయి. నిత్యవసర సరుకులు, బట్టలు డబ్బులు, బంగారం అన్ని కాలిపోయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి, నిత్యవసర సరుకులకు బట్టల కోసం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ ప్రకటనలో కోరారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-గోవిందరావుపేట

నాబార్డ్ ఆర్థిక సౌజన్యంతో ఏపీజీవీబీ పస్రా బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం మొద్దులగూడెం గ్రామమంలో ఆర్థిక అక్షరాష్యత అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సులో కళాజాత బృందం ద్వారా బ్యాంకు అందించే వ్యవసాయ పంట రుణాలు, మహిళా సంఘాల రుణాలు, గోల్డ్ లోన్స్, డిపాజిట్స్ పై అధిక వడ్డీ, సైబర్ నేరలపె, కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాలు మొదలైన వాటి గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్ యం ప్రేమ్ కుమార్ హాజరై మాట్లాడారు. ప్రతి ఖాతాదారుడు ఏపీజీవీబీ అందించే సేవలు ఉపయోగించుకోవాలన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిం చాలని అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి ఎవరికీ ఖాతా, ఏటిఎం, ఓటీపీ సివివి నెంబర్లు చెప్పవద్దన్నారు. ఆన్ లైన్ మోసలపై జాగ్రత్తగా ఉండాలి తెలియజేసారు. 1 జనవరి 2025 నుండి తెలంగాణలో ఉన్న ఏపీజీవీబీ శాఖలు, తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్నాయని, సాంకేతిక పరంగా సేవలు అంతరాయం ఉంటుందన్నారు. ఖాతాదారులు సహకరించాలన్నారు.ఈ సదస్సులో ఎఫ్ఎల్‌సి కౌన్సిలర్, కళాజాత బృందం బ్యాంకు మిత్ర సంతోష్, ఖాతాదారులు తదితరులు పాలుగొన్నారు.

జర్నలిస్టులపై దాడిని ఖండిస్తున్నాం

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జర్నలిస్టులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో విలేక రులతో రవీందర్ మాట్లాడుతూ... సినీ నటుడు మోహన్ బాబు తన నివాసం వద్ద తన తనయుడు మనోజ్ మీడియాని పిలిచి కుటుంబం లో జరుగుతున్న వ్యవహారాలను మీడియా ద్వారా సమాజానికి తెలియ జేయడం జరిగిందన్నారు. దానిపై వివరణ అడిగే క్రమంలో మోహన్ బాబు జర్నలిస్టుల పై దాడి చేయడం సరికాదన్నారు. జర్నలిస్టులపై ఎవరు దాడి చేసినా కఠిన చర్యలు తీసుకొనేలా కొత్త చట్టం తీసుకురావాలని కోరారు. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజల ఆశాజ్యోతి సోమరాజన్న

- ఏంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి గుండేబోయిన చంద్రయ్య

నవతెలంగాణ- ములుగు

ప్రజల ఆశాజ్యోతి సోమరాజన్న అని ఏంసీపీఐయు జిల్లా కార్యదర్శి గుండేబోయిన చంద్రయ్య అన్నారు. ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండలంలో సోమ రాజన్న 10వ వర్ధంతి సభ గుండెబోయిన కొమురక్క నివాసంలో కొమురయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. మొదట సోమరాజన్న చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సభకు ముఖ్య అతిథులుగా చంద్రయ్య హాజరై మాట్లాడుతూ సోమ రాజన్న పేదల కోసం కమ్యూనిస్టు పార్టీలో చేరి భూస్వాములు, పెట్టుబడిదారులు, జాగిరిదారులు, పటేల్ పట్వారి ఆగడాలను ఎదిరించి ప్రజల తరపున పోరాడరని కొనియడారు. కూలి రేట్ల కోసం జీతాల సంఘాలు, మహిళా సంఘాలు పెట్టి పోరాడారని గుర్తు చేశారు. ఎంసిపిఐయు పార్టీ నిర్మాణం కోసం పనిచేసిన నాయకుడు సోమ రాజన్న ఆశయాల సాధనకు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్, సునావత్ చంద్రు నాయక్, రాసర్ల చంద్రమౌళి, కామ రవి, గుండెబోయిన కొమురక్క, మెరువ ఐలయ్య, వడ్లూరి వెంకన్న, జ్యోతి పాల్గొన్నారు.



నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ -ములుగు

విద్యార్థి దశ నుండే సైన్స్‌పై మక్కువ పెంచుకొని నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించాలని, విభిన్న ఆలోచనల ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకొని ముందుకు సాగాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అన్నారు. ములుగు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన రెండు రోజుల బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ మనక్ ముగింపు సమావేశంలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమొంటోలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు సైన్స్ అధికారి అప్పని జయదేవ్, కమిటీ కన్వీనర్లు సభ్యులను అభినందించారు. రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వారి గైడ్ టీచర్లు, ప్రధాన ఉపాధ్యాయులను అభినందించారు. విద్యారంగంలో ములుగు జిల్లాను రాష్ట్రంలో విద్యాపరంగా మొదటి స్థానం లో ఉంచుటకు కృషి చేయాలని అన్నారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ 284కి పైగా ఎగ్జిబిట్లు తీసుకొచ్చారన్నారు. విద్యా ర్థు లలో సైన్స్‌పై మక్కువను పెంచడానికి కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలిపారు. హనుమకొండ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, జి రమాదేవి, గుల్లపెల్లి సాంబయ్య, సైకం శ్రీనివాసరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు ప్రభాకర్, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, జివివి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సోమారెడ్డి, తిరుపతి, విద్యాసాగర్, వినోద్ కుమార్, ఝాన్సీ, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధితుడికి మొబైల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ గ్రామానికి చెందిన 108 అంబులెన్స్ డ్రైవర్ గొండ ప్రవీణ్ తన మొబైల్ ఫోనును పోగొట్టుకున్నాడు. కాగా మహదేవపూర్ పోలిస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా పోలీసు శాఖ వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోనును గుర్తించారు. గురువారం బాతుడికి స్థానిక పోలిస్‌స్టేషన్‌లో అప్పగించారు. మొబైల్‌ను గుర్తించడంలో కృషి చేసిన కానిస్టేబుల్ చంద్రమోహన్‌ను ఎస్సై కె పవన్‌కుమార్ అభినందించారు.

గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-పలిమెల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం కేజీబీవీలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రత్యేక అధికారిని ఎం భవాని ప్రకటనలో తెలియజేశారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీషు, హిందీ సబ్జెక్టులు బోధించుటకు గాను డిగ్రీ బీఈడీ అర్హత కలిగి ఉండాలని అన్నారు. పిజిసిఆర్టి నర్సింగ్ ఇంటర్మీడియట్ బోధించేందుకు బిఎస్సి నర్సింగ్ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అర్హత కలిగిన మహిళలు మాత్రమే ఈనెల 13-12-2024 నుంచి 16-12-2024 వ తేది లోపు కేజీబీవీ పలిమెలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. కాగా గెస్ట్ ఫ్యాకల్టీ కాలవ్యవధి మూడు నెలలు మాత్రమే ఉంటుందన్నారు. దీనికిగాను స్కూల్ టీచర్లకు నెలకు రూ.18వేల చొప్పున వేతనం, పీజీసీఆర్టీకి రూ.23వేల వేతనం ఉంటుందని చెప్పారు.



ఆదిముక్తేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తం పున ప్రతిష్ట

నవతెలంగాణ-మహదేవపూర్

కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ ఆది ముక్తీశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ కార్యక్రమం మహాదేవ వేదపాఠశాల (అచ్చులాపూర్) ప్రధాన అధ్యాపకులు దుద్దిళ్ళ మనోహర శర్మ అవధాని ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహింఆచరు. ప్రతిష్ఠాపన మహెూత్సవాలు, హెూమాలు, తీర్థప్రసాద వితరణ, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహధికారి ఏ మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, కాళేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు గ్రామస్తులు, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది, ధ్వజస్తంభ ప్రతిష్ఠకు సహకరించిన దాతలు శ్రీరాంపట్ల ప్రశాంత్ కుమార్ దంపతులు, చకిలం దయాకర్ రావు దంపతులు ఎ. శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు.



కేటికే-6 గనిని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సందర్శన

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

భూపాలపల్లి ఏరియా కేటికె-6 గనిని గురువారం మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సందర్శించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఓటు జిఎం కవీంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కంపెనీస్థితిగతులను, ఉత్పత్తి ఉత్పాదకత, సంక్షేమ పథకాలు, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎస్ జోతి, కేటికే వన్ గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, డీజీఎం రాజారావు, ఎస్ఈ వసంత్, గని మేనేజర్ రామ్ భరోస్ మెహతా, డీవై పిఎం గుండు రాజు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గణేష్, సేఫ్టీ ఆఫీసర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ - ములుగు

జవహర్‌నగర్ టోల్ ప్లాజా వద్ద బైక్‌పై వెళుతున్న ఇద్దరు యువకులను వెనక నుంచి లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒకరు తీవ్ర గాయాలపాలై ములు గు జిల్లా ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందున్నారు. వారిని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పరామర్శించారు. వారికి మెరుగైన చికిత్స చేసి సహకరించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, జిల్లా నాయకులు లక్కీ, రామనాకర్, రాకేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వచనాలు

ములుగు మండలం మాధవరావు పల్లి గ్రామానికి చెందిన బాధవత్ నవత - నాగరాజు దంపతుల కూతురు అనుష,అర్జున్ వివాహ మహెూత్సవం గురువారం ఘనంగా జరిగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా నాయకులు లక్కీ, రమనాకర్, యూత్ నాయకులు గూడేపు రాకేష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వచనాలు



నవతెలంగాణ-టేకుమట్ల

కాంగ్రెస్ టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు మదం కొమురయ్య-పద్మ కుమారుడు మాదం శివకుమార్ వివాహం గురువారం ఘనంగా జరిగింది. భూ పాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై వధూవరులను ఆశీర్వ దించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ పొలవెన పోశాలు, పప్పుల సంజీవయ్య, కోమండ్ల నర్సింగ్, చెరాలు, మహేష్, ఐలయ్య, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

బోర్లగూడెం గ్రామానికి చెందిన చాకినాల లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి పరామర్శించారు. ఆయనవెంట మండలాయకులు, తదితరులు ఉన్నారు.

క్రీడాకారిణికి ఎంపీడీఓ సన్మానం



నవతెలంగాణ-పలిమెల

అంతర్జాతీయ పారా త్రో బాల్ గేమ్‌లో బంగారు పథకం సాధించి దేశ గౌరవాన్ని పెంచిన కావేరి జ్యోతిని ఎంపీడీవో శ్రీనివాస్ గురువారం సన్మానించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రానికి చెందిన కావేరి జ్యోతి ఈనెల 5వ తేదీన కాంబోడియా దేశం లో జరిగిన పారా త్రో బాల్ పోటీలలో భారత దేశం తరపున గేమ్ ఆడి గోల్డ్ మెడల్ సాధించింది. సన్మాననంతరం ఎంపీడీవో మాట్లాడుతూ అనేక కష్టాలకు ఓర్చి జ్యోతి ఈ స్థాయికి చేరిందని కొనియాడారు. మొక్కవోని ధైర్యం ఆమె సొంతమని యువతకు ఆదర్శంగా నిలిచిన జ్యోతి కి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. పారా ఒలంపిక్స్ లో కూడా మెడల్ సాధించి దేశం పేరు నిలబెట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రకాష్ రెడ్డి, ఏపీఓ సునీత , పంచాయితీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

లక్నవరం విహార యాత్రలో కాటాపూర్ విద్యార్థులు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా లోని లక్నవరం సరస్సు కు, కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు విహారయాత్రకు గురువారం వెళ్లారు. ఈ ప్రాంతం మొత్తం పచ్చని పంటలు మరియు ఆరాధ్రగ్రమైన నీటి వనరులు సమృద్ధిగా ఉంది. కొండల మధ్య దాక్కున్న లక్నవరం సరస్సు కాకతీయ కాలంలో కనుగొనబడింది. ఆధ్యాత్మిక సౌందర్యానికి అదనపు ఆకర్షణ సస్పెన్షన్ వంతెన. సుందరమైన అడవి యొక్క సుందరమైన అందాన్ని ఆస్వాదించి విద్యార్థులు ఎంతో ఆనందాన్ని పొందారు. విద్యార్థులకు చదువుతోపాటు విహారయాత్ర కూడా ఎంతో అవసరమని ఉపాధ్యాయులు వివరించారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

మండల ప్రత్యేక అధికారి ఎం.నీరజ

ముగిసిన సీఎం కప్ పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి



క్రీడల్లో గెలుపోటములు సహజమని మండల ప్రత్యేక అధికారి నీరజ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక మోడల్ స్కూల్‌లో గత మూడు రోజులుగా జరుగుతున్న సీఎం కప్ మండల స్థాయి పోటీలు గురువారం ముగిశాయి. ఈపోటీల్లో దాదాపు 20 గ్రామాల నుండి క్రీడాకారులు పాల్గొని తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను మెమొంటోలను, జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ నీరజ మాట్లాడుతూ క్రీడోత్సవాల వల్ల ప్రజలలో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీవో ఎం.శంకర్‌నాయక్, ఎంఈఓ జి.లింగారెడ్డి, ఎంపీ ఓ పాక శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, టీజీఎంఎస్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, పీడీలు అనిల్ కుమార్ వెంకటేశ్వర్లు, సురేష్, పంచాయతీ సెక్రెటరీ రఘు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-వర్ధన్నపేట



గ్రామస్థాయి నుంచి ఎన్నికైన క్రీడాకారులు మండల స్థాయిలో సీఎం కప్ 2024లో పాల్గొన్న వారికి భవిష్యత్తులో ఉన్నత క్రీడా పోటీలకు ఎంతో దోహదపడతాయని వర్ధన్నపేట మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం వర్ధన్నపేట మండలం ఇల్లంద జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు రోజులుగా జరిగిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత, చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు విద్యార్థులకు బహుమతులు, టీషర్ట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, పిఎసిఎస్ ఛైర్మెన్ రాజేష్ ఖన్నా, దాతలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్దు సత్యరాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న, స్థానిక గ్రామ ప్రజాప్రతినిధులు ఎరుగొండ వేణుగోపాల్, తూళ్ల కుమారస్వామి, పెంచాల కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ మోడెం కుమారస్వామి, పాఠశాల మాజీ సర్పంచ్ రాయపురపు కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు విజయ, గ్రామపంచాయతీ కార్యదర్శి రామారావు, పీఈటీ భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్‌క్రీడలు



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం వరంగల్ లోని ఓ సిటీ స్టేడియంలో ముగిసినట్లు క్రీడల నిర్వహణ బాధ్యులు కాశిబుగ్గ డిప్యూటి కమిషనర్ కృష్ణారెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లా పరిధిలో సీఎం కప్ నిర్వహణలో భాగంగా అర్బన్ లెవెల్ స్థాయిలో వరంగల్ ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించి క్రీడా పోటీలను మూడు రోజులపాటు కబడ్డీ ఖోఖో, వాలీ బాల్, పుట్ బాల్‌తో పాటు ఆరు క్రీడాంశాలు, అదే విధంగా అథ్లె టిక్స్‌లో కూడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటడంతో పాటు చక్కని ప్రదర్శనలు చేశారని క్రీడల్లో గెలుపోటము లు సహజంగా స్వీకరించాలని, మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో కూడా ఇదే తరహా ప్రతిభను చాటి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో డీఎఫ్‌వో శంకర్ లింగం, ఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్



నవతెలంగాణ-కాశిబుగ్గ

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని 37వ డివిజన్ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ అన్నారు. గురువారం తూర్పుకోటలో కవిత అధ్యక్షతన జరిగిన కాకతీయ మహిళా సమైక్య జనరల్ బాడీ సమావేశానికి కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళా సంఘాలను స్వయం ఉపాధిగా చేసుకొని స్వతంత్రంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రూపుల వారీగా, వ్యక్తిగతంగా రుణాలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. రుణం తీసుకున్న మహిళలు సక్రమంగా చెల్లించి ప్రభుత్వం ఇచ్చే రాయితీలను పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, సిఓ ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ కిరణ్, రాజమణి, కాకతీయ సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

ఆర్‌బీఐ సహకారంతో ఆర్థిక అక్షరాస్యత

నవతెలంగాణ - నెక్కొండ

రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారి సహకారంతో స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు, వ్యాపారులు, యువత, విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలని శ్రీధరణి స్వచ్ఛంధ సేవా సంస్థ ఛైర్మన్ కల్లెపు శోభారాణి అన్నారు. మండలంలోని అలంఖానిపేటలో గురువారం రైతులకు, మహిళా సభ్యులకు, వ్యాపారులు, విద్యార్థులతో ఆర్థిక అక్ష్యరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఅవగాహన సదస్సులో యూనియన్ బ్యాంకు లీడ్ బ్యాంక్ ఎఫ్‌ఎల్‌సి జిల్లా కౌన్సిలర్ భాస్కరచారి, సేవా సంస్థ ఛైర్మన్ శోభారాణిలు మాట్లాడారు. సామాజిక భద్రత పథకాలు, భీమా తదితర పథకాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930 ఫిర్యాదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి మధు, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, సంస్థ కో-ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ముబీన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



ఏకలవ్య కార్పొరేషన్ పాలకమండలి ఏర్పాటు చేయాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకలవ్య కార్పొరేషన్‌కు పాలకమండలిని వెంటనే ఏర్పాటు చేయాలని ఏఐవైహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఎరుకల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానం ద్వారా ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతి స్తున్నామని, కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయి ంచాలని కోరారు. కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించకపోవడంతో ఎరుకల సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. ఎరుకల హక్కుల కోసం నిఖార్సు గా పోరాడుతున్న ఏఐవైహెచ్ పీఎస్ నాయకత్వానికి కార్పొరేషన్ చైర్మన్, ఇతర పదవుల్లో సభ్యులను నియమించి గౌరవించాలన్నారు. దళారి సంఘాలకు కార్పొరేషన్ బాధ్యతలు అప్పగిస్తే సామాజిక వర్గం అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఏఐవైహెచ్‌పీఎస్ గత రెండు దశాబ్దన్నర కాలంగా ఎరుకల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో ఎరుకల సామాజిక వర్గం అభివృద్ధి చెందలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎరుకల కుటుంబాలకు ఇండ్లు కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎరుకుల సంఘం నాయకులు నడిగడ్డ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నడిగడ్డ సంపత్, పట్టణ అధ్యక్షుడు నడిగడ్డ సదానందం, గౌరవ సలహాదారులు నడిగడ్డ వీరాసోములు, యువజన నాయకులు నడిగడ్డ సందీప్, ఎరుకల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ నడిగడ్డ మధు, నడిగడ్డ ఉపేందర్, నడిగడ్డ సతీష్, అంజి, మహేందర్, నాగరాజు, అశోక్, సాగర్, వేణు, సురేష్, సమ్మయ్య, ఉప్పలయ్య, సాయిలు పాల్గొన్నారు.

క్షయ తెమడ పరీక్షల శిబిరం..

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని మట్టేవాడ గ్రామంలో గురువారం హైదెపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక క్షయ తెమడ పరీక్షల శిబిరాన్ని గురువారం నిర్వహించారు. రెండు వారాల పైబడి దగ్గుతో బాధపడుతున్న 35 మందికి తెమడ పరీక్షలు చేశారు. అనంతరం డాక్టర్ బి.యమున మాట్లాడుతూ ఎవరికైనా రెండు వారాల పైబడి దగ్గు ఉంటే స్వచ్ఛందంగా వచ్చి తెమడ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈశిబిరంలో పల్లె దావఖాన డాక్టర్ నరేష్, హెచ్‌ఈఓ లోక్య నాయక్, సూపర్‌వైజర్ గణేష్, హెల్త్ అసిస్టెంట్ సర్దార్‌బాబు, నరేందర్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, ఏఎన్ఎంలు కవిత, పుష్పలత, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

.భార్య మృతికి కారణమైన భర్తకు జైలు శిక్ష

ఎస్సై సీహెచ్. రఘుపతి

నవతెలంగాణ-ఖానాపురం

భార్య మృతికి కారణమైన భర్తకు ఐదు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి జి. ప్రేమలతారెడ్డి గురువారం తీర్పును ఇచ్చినట్లు స్థానిక ఎస్సై సీహెచ్.రఘుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన అమరావతి భర్త కృష్ణ నిత్యం మద్యం సేవించి వేధింపులకు గురి చేసేవాడని తెలిపారు. ఈ క్రమంలో భార్య భర్తలు ఇద్దరు ఆత్మహత్య చేసుకొనుటకు నిశ్చయించుకునినట్లు తెలిపారు. తదనంతరం ఇద్దరు కిరోసిన్ మీద పోసుకొనగా భర్త కిరోసిన్ పడిన చొక్కాను విప్పి నిప్పు అంటించి భార్య పైక విసిరేసినట్లు పేర్కొన్నారు. ఈతరుణంలో భార్యకు నిప్పు అంటుకొని తీవ్ర గాయాలపాలై చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ భార్య మరణించడంతో కుటుంబీకుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లా అదనపు న్యాయస్థానం కేసు వివరాలను పరిశీలించి భార్య చావుకు కారణమైన కృష్ణకు ఐదు సంవత్సరాలు కఠిన కారాగార జైలు శిక్షతోపాటు రూ.2వేల జరిమానా విధిస్తూ గురువారం తీర్పునిచ్చినట్లు తెలిపారు.

బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా కటకం విజయ్‌కుమార్ నియామకం

నవతెలంగాణ-వరంగల్



తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులుగా వరంగల్ పట్టణ కొత్తవాడకు ప్రాంతానికి చెందిన కటకం విజయకుమార్ నియమించడం జరిగిందని రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ తెలిపారు. బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా చేస్తున్న పోరాటాలలో భాగంగా చురుకుగా తమ కుల సంఘంలో, బీసీ కుల సంఘాలలో ఉన్న వారిని కులాలకు అతీతంగా చైతన్య పరుస్తూ హక్కుల సాధన కొరకు తన వంతు కృషి చేస్తున్న కటకం విజయ్ కుమార్‌ను గుర్తిస్తూ ఈపదవీలో అవకాశం కల్పించడం జరిగిందన్నారు.

సోమ రాజన్న10వ వర్ధంతి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఎంసీపీఐ (యూ) వరంగల్ నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం అండర్ బ్రిడ్జి ఓంకార్ భవన్‌లో సోమ రాజన్న 10వ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంసీపీఐ(యూ) జిల్లా, నగర సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్, సుంచు జగదీశ్వర్‌లు మాట్లాడుతూ దోపిడీ, అవినీతి పాలనపోయి కష్టజీవుల రాజ్యం రావాలని నిరంతరం పరితపించి తుదివరకు ఎర్రజెండా పట్టుకొని పోరాడిన యోధుడు సోమ రాజన్న అని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు నగేష్, నర్సయ్య, ప్రభాకర్, విజేందర్‌లు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖ రాజీనామా చేయాలి

సీఎం, గవర్నర్‌లకు పోస్టు కార్డులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నిబంధనలకు విరుద్ధంగా గోశాలలోని గోవులను తరలించేందుకు సహకరించిన మంత్రి కొండా సురేఖ నైతిక బాధ్యత వహిస్తూ తన పదవీకి రాజీనామా చేయాలని బిజెపి నాయకులు సీఎం, గవర్నర్ లకు పోస్ట్ కార్డులు పంపించారు. గురువారం కాశిబుగ్గలోని గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ మాట్లాడుతూ గీసుగొండలోని గోశాల నుండి గోవులను తరలించేందుకు సిఫారసు లేఖను ఇచ్చినందున మంత్రి సురేఖ తన పదవికి రాజీనామా చేయాలని లేనిఎడల ముఖ్యమంత్రి సురేఖను మంత్రి పదవీ నుండి తొలగించాలని, లేనియెడల గవర్నర్ సురేఖను మంత్రి పదవి నుండి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి, గవర్నర్‌లకు పోస్టు కార్డులు రాసి పంపించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు సముద్రాల పరమేశ్వర్, ఎరుకల రఘునారెడ్డి, గద్దల కుమార్, పార్థ ఆనంద్, కోమాకుల నాగరాజు, కట్టర్ సతీష్, శ్రీనివాస్, రతన్, నాగరాజు గౌడ్, భిక్షపతి, అజయ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులు పత్తి కొనుగోళ్లు నిలిపివేత

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని భవానీ కాటన్ జిన్నింగ్ మిల్లులో పత్తి నిల్వలు పేరుకుపోయినందున శుక్రవారం సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపేస్తున్నట్లు మార్కెట్ కార్యదర్శి కృష్ణమీనన్ రావు గురువారం ప్రకటనలో తెలిపారు. 13 శుక్రవారం కొనుగోళ్లు బంద్ , శని, ఆదివారం సెలవు కారణంగా సీసీఐ కొనుగోళ్లు యాధావిధిగా 16న సోమవారం ప్రారంభమవుతాయన్నారు. రైతులు గమనించి పత్తిని మిల్లుకు తీసుకురావద్దన్నారు.

తప్పిపోయిన బాలుడు

పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-కాశిబుగ్గ



నగరంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన కూడ్ల శ్రీనివాస్-రజిని దంపతుల కుమారుడు యశ్వంత్ (12) స్థానిక ఏకశిలా పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్నాడు. రోజులాగే గురువారం యధావిధిగా ఉదయం స్కూల్ కి వెళ్ళాడు. సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆరా తీయగా యశ్వంత్ మధ్యాహ్నం 2:30 గంటలకు బయటకు వెళ్లినట్లు తెలిసింది. దీంతో కుటుంబ సభ్యులు యశ్వంత్ స్నేహితుల, బంధువుల ఇండ్లలో వెతకగా ఎలాంటి ఫలితం లేకుండా పోయింది. దీంతో యశ్వంత్ కుటుంబ సభ్యులు మిల్స్ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడి ఆచూకీ తెలిసినవారు 8712685093, 9052557868, 9177916871 మొబైల్‌నెంబర్లలో సంప్రదించాలని మిల్స్ కాలనీ పోలీసులు తెలిపారు.

పినిరెడ్డిగూడెంలో సీపీఐ(ఎం) సర్వే..

నవతెలంగాణ-గార్ల:



గార్లలోని అంబేద్కర్ నగర్ కాలనీలో సిపిఎం గార్ల-2వ శాఖ, మండలం లోని పినిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) శాఖల ఆధ్వర్యంలో మూడవ రోజు గురువారం నిర్వహించిన ఇంటింటి సర్వే లో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు పథకాలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదనే విషయాలు వెల్లడయ్యాయి. ఈసర్వే లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, ఆయా శాఖల కార్యదర్శులు అలువాల రామకృష్ణ, వంగూరి కొండయ్య సభ్యులు గుండె టి.వీరభద్రం, సంగు నాగరాజు, కార్యకర్తలు ఉన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడలు..

నవతెలంగాణ -మరిపెడ



డిసెంబర్ 10న ప్రారంభమైన సీఎం కప్-2024 మరిపెడ మండల స్థాయి క్రీడలు గురువారం తో విజయవంతంగా ముగిశాయని మండల విద్యాశాఖ అధికారి గాదే అనితా దేవి తెలిపారు. గురువారం విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్, మండల పీడీ రాజకుమారిలు హాజరయ్యారు. కబడ్డీ పోటీలలో మరిపెడ ప్రథమ స్థానం, సీతారాంపురం ద్వితీయ స్థానం పొందారు. ఖోఖోలో మహాత్మ జ్యోతిబా పూలే ప్రథమ స్థానం సాధించగా, సెయింట్ ఆగస్టీన్ ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఓపెన్ క్యాటగిరిలో సోషల్ వెల్ఫేర్ ప్రథమ స్థానం, ట్రైబల్ వెల్ఫేర్ ద్వితీయ స్థానం పొందారని, రూరల్ విభాగం కబడ్డీలో చిల్లంచెర్ల ప్రథమ స్థానం, గుండెపుడి ద్వితీయ స్థానం పొందారని ఆమె వివరించారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన ఈ క్రీడాకారులు డిసెంబర్ 16 నుండి జరిగే మహబూబాబాద్ జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో పీఈటీలు రాజకుమారి, రవీందర్, శ్రీకాంత్, స్వప్న, ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల అధ్యయనం కోసం ఇంటింటికి గిరిజన సంఘం

నవతెలంగాణ-కురవి



బలపాల శివారు లింగయ్య తండా-బి, లక్ష్మీ తండా, గాజియాతండాలలో ఇంటింటికి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయనం కోసం ఇంటింకి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరి నాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరి, మాలోత్ కిషన్‌నాయక్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలన్నారు. సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయన్నారు. సమస్యల పరిష్కారానికై అధికారుల కార్యాలయాల ఎదుట ముట్టడి కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బానోత్ దేవా నాయక్, బాలు నాయక్, నవీన్‌నాయక్, విజయ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సన్న వడ్లకు బోనస్ వెంటనే చెల్లించాలి

నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి




నవతెలంగాణ -కురవి

రైతులు పండించిన వారి సన్న వడ్లకు ధరతో పాటు ప్రభుత్వమిచ్చే బోనస్ కలిపి ఒకేసారి చెల్లించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. కురవి మండల కేంద్రంలో ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సీపీఐ బృందం గురువారం సందర్శించింది. ఈసందర్భంగా నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, సన్నాలకు ప్రభుత్వం ఇచ్చే బోనస్‌ను వెంటనే చెల్లించకుండా తీవ్ర జాప్యం జరుగుతుందని రైతులు తమ ఆవేదన వెలబుచ్చారని, వర్ష సూచన ఉన్నచో రైతులకు టార్పాలిన్లను రైతులకు అందజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, బుర్ర సమ్మయ్య తురక రమేష్, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పల, సైదులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా భారత్ ఉత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలం కల్వల ఆదర్శ కళాశాలలో ఘనంగా భారత్ ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. డీఈవో ఆదేశాల మేరకు కళాశాలలో తెలుగు హిందీ 50 మంది కవుల చిత్రపటాలతో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ మాట్లాడుతూ భారత్ ఉత్సవ్ అనేది భారతదేశ సంప్రదాయాలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని ఆచరించే వేడుక సమాహారం అని, భారతదేశం అనేక భిన్నమైన సంస్కృతులు, భాషలు, సంప్రదాయాల సమ్మేళనమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నరసయ్య, సోమయ్య, ప్రసాద్, వీరబాబు, శ్వేత, శ్రీదేవి ప్రవళిక, అరుణబాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గేదె మృతి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కల్వల గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్ తగలడంతో గేదే మృతి చెందింది. కల్వల గ్రామానికి చెందిన ఆకుల సుధాకర్ రైతు వ్యవసాయంతో పాటు జీవనోపాధికి డైరీ ఫాం కూడా నిర్వహిస్తున్నాడు. తన సొంత వ్యవసాయ భూమిలో బర్లను మేతకు తీసుకెళ్లగా అందులో ఒక గేదే అప్పటికే తెగిపడి కింద ఉండబడిన విద్యుత్ తీగకు తగిలి విద్యుత్ షాక్ తో మరణించింది. గేదె మృతితో సుధాకర్ ఏమి చేయాలో అర్థం కాలేదు. సుమారు రూ.80 వేల నష్టం వాటిల్లినట్టు రైతు సుధాకర్ తెలిపారు.

మృతుడి కుటుంబానికి రూ.15 వేలు ఆర్థికసాయం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

అమీనాపురం మాల సహకార సంఘం సభ్యుడు బొల్లెద్దు ధర్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా.అమీనాపురం మాల సహకారం సంఘం మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించి రూ.15వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో అమీనాపురం మాల సహకార సంఘం గౌరవ సలహాదారు నాగెల్లి ఆంధ్రయ్య, సంఘ కోశాధికారి బొల్లెద్దు విజయ్‌చందర్, సభ్యులు ఇస్సాకు, సామెల్, యాకయ్య నాగేష్, సతీష్, అనిల్, కోళ్లపూడి వెంకన్న, నాగెల్లి ప్రియతం, సుమిత్‌నందన్ తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ

నవతెలంగాణ-తొర్రూరు

సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ సమీపంలోని నెల్లికుదురు రోడ్డులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. నెల్లికుదురు వెళ్లే రోడ్డులో ఉన్న గుంతలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు పూడ్చివేశారు. ఈసందర్భంగా నారాయణ మాట్లాడుతూ జాతీయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో దేశభక్తి, సామాజిక సేవా దృక్పథం కల్పించడమే ధ్యేయంగా ఎన్ఎస్ఎస్ కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యత కలిగి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్వరూప్, భారత్, శైలేష్, హరీష్, రాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-తొర్రూరు

సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నందున సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రిసోర్స్ పర్సన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాల పైన అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. రాములు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిసోర్స్ పర్సన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నం బర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ మోసాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా ఫేక్ కాల్స్ వస్తే స్పందించకూడదని అని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్యానాయక్, అధ్యాపక బృందం రవీందర్‌రెడ్డి, నగేష్, వెంకన్న, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలి

నవతెలంగాణ-గార్ల:

విద్యార్థులు చదువులపై దృష్టి సారించి ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ గంగావత్ వెంకన్న అన్నారు. మండలంలోని గోపాలపురం, గార్ల బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గురువారం ఆల్ ఇన్ వన్ గైడ్ లను అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి తల్లిదండ్రుల కలలను సాకారం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోకాళ్ళ రామచంద్రు, మాచర్ల సుందర్‌కుమార్, ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరావు, సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహస్వామి, అబ్దుల్లా, మంజుల, అశ్వినీ, టీటీఎఫ్ రాష్ట్ర నాయకులు మాలోతు శివ, వీరు నాయక్, విశ్రాంత ఉద్యోగులు రాంప్రసాద్, అప్పయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడలు



నవతెలంగాణ-గూడూరు

సీఎం కప్ మండల క్రీడలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు కాబట్టి అథ్లెటిక్స్ క్రీడలలో పోటీలను నిర్వహించారు పోటీలలో పలువురు విజేతలుగా నిలిచారు. పురుషుల కబడ్డీలో దామరవంచ గ్రామం ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం గూడూరు కైవసం చేసుకుంది. మహిళల విభాగంలో ప్రథమ స్థానం గూడూరు, ద్వితీయ స్థానం అయోధ్య పురం గ్రామాలు నిలిచాయి.. అథ్లెటిక్స్ విభాగంలో రన్నింగ్, షాట్ పుట్, లాంగ్ జంప్ విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు మెడల్స్ బహూకరించారు. ఈ క్రీడల్లో మండల స్థాయి జట్టును సెలెక్ట్ చేశారు. ఈజట్టు ఈనెల 16వ తేదీ నుండి మహబూబాబాద్ లో జరిగే జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, ఎంపీవో సత్యనారాయణ, ఎంఈఓ రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు భిక్షపతి, వెంకటేశ్వర్లు, వెంకన్న, నగేష్, ప్రవీణ్, రాణి, రజిత, నిర్మల, ఉపాధ్యాయులు డాక్టర్ చంద్రమౌళి, సదాశివ, అనిల్ కుమార్, శ్రీనివాస్ అందజేశారు.

మోడల్ స్కూల్ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణలోని ఆదర్శ పాఠశాల గుర్తూరు నందు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో జిల్లా అధ్యక్షుడు పరుపాటి కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్లకార్డ్స్‌తో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ సమస్యలు ఎక్కడివి అక్కడే ఉన్నాయని తమ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు నుండి దశలవారీగా ఉద్యమాన్ని చేపట్టం జరుగుతున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో స్వప్న, నరసింహారావు, లింగయ్య, వెంకన్న, రాజు, బసవయ్య కోటేశ్వరరావు, వెంకటేష్, కృష్ణ ప్రసాద్, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ హరికృష్ణ, స్రవంతి, వీణ, నవనీతలు పాల్గొన్నారు.



టూరిజానికి తోడ్పాటునందించండి

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు మంత్రి జూపల్లి పిలుపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ టూరిజానికి తోడ్పాటునందించాలని శాసన సభ, శాసన మండలి సభ్యులకు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. టూరిజం ప్రమోషన్‌లో భాగంగా గురువారం సాయంత్రం ఇబ్రహీంబాగ్‌లోని తారామతి బారదారిలో మంత్రి వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు నెలలో రెండు సార్లు ఆయా ప్రాంతాల్లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావాలని కోరారు. ధ్వంసమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు తిరిగి ప్రాణం పోసి వాటిని భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు.

ఆపన్న హస్తంగా సీఎం సహాయనిధి

ప్రభుత్వ సలహాదారు హర్కరవేణుగోపాలరావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తంగా మారిందని ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్) హర్కర వేణు గోపాలరావు అన్నారు. గురువారం సచివాలయంలో సరూర్‌నగర్‌కు చెందిన శ్రీకృష్ణ, అమీర్‌పేటకు చెందిన భానుప్రసాద్‌లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం నిరంతరం ప్రజాసంక్షేమం కోసం పాటు పడుతోందన్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. అధికారంలోకి రాగానే సీఎం రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడమే అందుకు నిదర్శనమన్నారు. ఒక్క ఆరోగ్యశ్రీ ద్వారానే కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కూడా ఆపదలో ఉండి వైద్య ఖర్చులు భరించలేని వారికి తోడ్పాటునందిస్తున్నామని తెలిపారు. చాలా మంది పేద వారు ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా క్లిష్టమైన ఆరోగ్యసమస్యలకు కూడా చికిత్సలు పొందుతున్నారని తెలిపారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు.

మత్స్య సంపదను పెంచాలి

- పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఆదేశం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో తెలంగాణ రాష్ట్రంలో మత్స్య సంపదను పెంచేందుకు పలు చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లని రాష్ట్ర సచివాలయంలో నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ డాక్టర్ బిజయ్‌కుమార్ బెహెరా, రాష్ట్ర మత్స్య శాఖ అధికారులతో సమావేశమయ్యరారు. ఎస్ఎన్ఏ, స్పార్ష్ ఖాతాలో ఉన్న పీఎంఎంఎస్‌వై 2024-25 కింద కేటాయించిన నిధులు ఆ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి వినియోగించుకోవాలని సూచించారు. మంచిర్యాల జిల్లా ఎల్లంపల్లి రిజర్వాయర్ వద్ద వంద శాతం గ్రాంట్‌పై పీఎంఎంఎస్‌వై సెంట్రల్ సెక్టార్ స్కీమ్ 2024-25 కింద రూ.25 కోట్ల ఖర్చుతో ప్రత్యేకంగా కొర్రమీను చేపల పెంచాలన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట్ సరస్సు వద్ద రూ.2 కోట్లతో రిక్రియేషనల్ ఫిషరీస్, రాష్ట్ర మత్స్య శాఖ సంబంధించి గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ కింద పెండింగ్‌లో ఉన్న అన్ని బీమా కేసులను క్లియర్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ బిజయ్ కుమార్ బెహెరా, పి.నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

ఫ్లిప్‌కార్ట్ సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ శిక్షణ

నవతెలంగాణ : స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, ఇ కామర్స్ సప్లై చైన్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి సర్టిఫై చేయడానికి మార్గదర్శక చొరవగా 2021లో సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీ (ఎస్ సీఓఏ)ని స్థాపించిందని ఫ్లిప్‌కార్ట్ రీ కామర్స్ హెడ్ హేమంత్ బద్రీ తెలిపారు. వేగంగా పెరుగుతున్న ఇ కామర్స్ సెక్టార్‌లో విజయం సాధించడంలో స్థానిక సరఫరా గొలుసు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో వారికి సహాయం చేయడానికి తక్కువ స్థానిక పరివాహక ప్రాంతాల నుండి యువకులకు (ఎస్ సీఓఏ) ఉచిత, పరిశ్రమ సంబంధిత శిక్షణను అందిస్తుందన్నారు. 2024లో 3,000 మంది అభ్యర్థులకు 20 శాతం మంది మహిళలతో ఎస్ సీఓఏ శిక్షణ ఇచ్చిందన్నారు

సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి : మాజీ మంత్రి జోగు రామన్న

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చాయ్ తాగినంత సేపట్లో సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని మాజీ మంత్రి జోగు రామన్న ప్రశ్నించారు.గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు చేతులెత్తేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కితే మహిళలని చూడకుండా పోలీసులతో కొట్టించారని ఆరోపించారు. సర్వ శిక్షా అభియాన్, ఆశా వర్కర్ల సమస్యలను బీఆర్ఎస్ పక్షాన అసెంబ్లీలో లేవనెత్తుతామని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో మూసేసిన సిమెంట్ ఫ్యాక్టరీ తెరిపిస్తామనీ, ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్‌కు రైల్వే లైన్ వేయిస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ఏమైందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఎన్నికల ముందిచ్చిన హామీలను అసెంబ్లీలో నిలదీస్తామని కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ ఖానాపూర్ ఇంచార్జీ భూక్యా జాన్సన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ICQCC 2024లో స్వర్ణం గెలిచిన DICV

నవతెలంగాణ-హైదరాబాద్ : డైమ్లర్ ట్రక్ AG యొక్క పూర్తిగా సొంతం చేసుకున్న అనుబంధ సంస్థ, డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్ (DICV) శ్రీలంకలో జరిగిన ఇంటర్నేషనల్ కన్వెన్షన్ ఆన్ క్వాలిటీ కంట్రోల్ సర్కిల్స్ (ICQCC)2024లో ప్రతిష్టాత్మకమైన గోల్డ్ అవార్డ్ ను గెలవడం ద్వారా పెరుగుతున్న తమ విజయాల జాబితాకు తమ మొదటి అంతర్జాతీయ గుర్తింపును చేర్చింది. ఈ అత్యంత పోటీయుతమైన కార్యక్రమంలో 14 దేశాలకు చెందిన 1,083 జట్లతో పాటు DICV నుండి రెండు జట్లు పాల్గొన్నాయి.

డెలాయిట్ టెక్నాలజీ ఫాస్ట్ 50 ఇండియా 2024లో నెక్స్ట్‌వేవ్

నవతెలంగాణ-హైదరాబాద్ : అధునాతన సాంకేతికతలలో భారతదేశ యువత నైపుణ్యాన్ని పెంపొందించడంలో అగ్రగామిగా ఉన్న నెక్స్ట్‌వేవ్, ప్రతిష్టాత్మకమైన డెలాయిట్ టెక్నాలజీ ఫాస్ట్ 50 ఇండియా 2024 అవార్డులలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న టాప్ 50 టెక్నాలజీ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు దక్కించుకుంది. గతంలో రాజోర్‌పే (Razorpay), జొమాటో (Zomato), క్యాషిఫై (Cashify), డార్విన్‌బాక్స్ (Darwinbox) మరియు జెప్టో (Zepto) వంటి పరిశ్రమలు దక్కించుకున్న ఈ ప్రశంసను ఇప్పుడు ఎడ్‌టెక్ పరిశ్రమలో సాంకేతికతను చక్కగా ఉపయోగిస్తూ అద్భుతమైన వృద్ధిని సాధించిన నెక్స్ట్‌వేవ్ దక్కించుకుంది. డెలాయిట్ టెక్నాలజీ ఫాస్ట్ 50, పలు సంవత్సరాలుగా, దేశంలోని టెక్ వ్యవస్థాపకులకు అత్యంత ఆకాంక్షించదగిన గౌరవనీయమైన గుర్తింపులలో ఒకటిగా మారింది. ఈ జాబితాలో అత్యంత పోటీతత్వం, కొత్త తరం, చురుకైన వ్యాపారాలు ఉండగా, ఇవి రాబడి మరియు వృద్ధిపై దృష్టి పెట్టడమే కాకుండా స్థిరత్వం, ఆర్థిక చేరిక, వైద్య సాంకేతికత, తదితర రంగాలలో సమస్యలను మరియు సామాజిక సవాళ్ల పరిష్కరిస్తున్న సంస్థలు ఉన్నాయి.

తొలిసారి ఆదిలాబాద్‌లో...డిసెంబర్ 14,15,16 తేదీల్లో

రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబురాలు

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జేవీవీకులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జన విజ్ఞాన వేదిక రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్సు సంబురాలను తొలిసారి ఆదిలాబాద్‌లో ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించనున్నది. ఈ సంబురాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో నాయకులు ఆవిష్కరించారు. 2024 సంవత్సరానికి సంబంధించి చెకుముకి సైన్సు సంబురాలు పాఠశాల స్థాయి పోటీలు నవంబర్ 7న నిర్వహించగా 7,500కుపైగా పాఠశాలల నుంచి ఆరు లక్షల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న సంగతి తెలిసిందే. అదే నెల 21న మండలస్థాయి పోటీల్లో 550కి పైగా మండలాల్లో 36 వేల మంది విద్యార్థులు పోటీ పడ్డారు. 28న జిల్లా స్థాయిలో పోటీల్లో 12 వేల మంది పోటీ పడగా ప్రతి జిల్లా నుంచి నాలుగు టీమ్‌ల చొప్పున 33 జిల్లాల నుంచి 123 టీములు అనగా 396 మంది విద్యార్థులు, 132 మంది గైడ్ టీచర్లు రాష్ట్రస్థాయి సంబురాల్లో పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సంబురాల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, అధికారులు పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాత పరీక్ష, యాక్టివిటీ రౌండ్, క్విట్, విజువల్ రౌండ్, క్రియేటివ్ రౌండ్, సైన్స్ ప్రయోగాలపై పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అదే విధంగా సైన్స్ సెమినార్లు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, ఆకాశ దర్శనం, సైన్స్ ఎగ్జిబిషన్, మిరాకిల్ ఎక్స్పోజర్, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ మ్యాజిక్, సైన్స్ గేములు, చరిత్ర గతిని మార్చిన శాస్త్రవేత్తల ఎగ్జిబిషన్, ఫీల్డ్ ట్రిప్, పుస్తక ప్రదర్శన, సైన్స్ కార్నివాల్ (స్ట్రీట్ సైన్స్ షో), ఇస్రో ఎగ్జిబిషన్లు అదనపు ఆకర్షణగా ఉంటాయని చెప్పారు. ఈ సంబురాలను విజయవంతం చేసేందుకు రాష్ట్రంలోని వివిధ సంస్థలు, సైన్స్ అభిమానులు, మేధావులు, నాయకులు, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.జన విజ్ఞాన వేదిక (జేవీవీ) ఎడ్యుకేషన్ సబ్ కమిటీ కన్వీనర్ కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చదువు పట్ల, ముఖ్యంగా సైన్సు పట్ల పిల్లల్లో ఆసక్తి పెంచేందుకు ప్రతి ఏటా పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వారికిచ్చే ప్రశ్నాపత్రాలు కూడా ఆసక్తిని పెంచేలా ఉంటున్నాయని చెప్పారు. దాదాపు రెండు నెలలుగా వివిధ స్థాయిల్లో నిర్వహించే పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 20 వేల నుంచి 25 వేల మంది వాలంటీర్లు కృషి చేశారని తెలిపారు. ఉపాధ్యాయులు భాగస్వామ్యం తీసుకున్నారని అభినందించారు. సమాజంలో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా మానికంగా ఎదిగేందుకు శాస్త్రీయ దృక్పథం అవసరమని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఎలా మార్పులు జరుగుతున్నాయి?, ఏ విధంగా ఉన్నత స్థితికి వెళుతున్నారు? లాంటి విషయాలను పిల్లలకు చెప్పేందుకు ఈ ప్రయత్నమని వివరించారు.

జేవీవీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ బీ.ఎస్.రెడ్డి మాట్లాడుతూ మొదటిసారిగా ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్‌లో నిర్వహించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి చెకుముకి టెస్ట్, సంబురాలను క్రమం తప్పకుండా ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అధికారుల సహకారం బాగుందన్నారు. మీడియా కూడా తగినంత సహకారం అందించాలని కోరారు.

జేవీవీ కార్యదర్శి ఎస్.వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే సంబురాలు మరింత ప్రతిష్టాత్మకమైనవని తెలిపారు. గతంలో కన్నా స్కూళ్లు, హాస్టళ్లను ఎక్కువగా భాగస్వామ్యం చేసినట్టు చెప్పారు. శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించే వారంతా ఫెస్ట్‌కు సహకరించాలని కోరారు.

జేవీవీ ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు ఫెస్ట్, సంబురాలు దోహదపడుతున్నాయని తెలిపారు. మొదటిసారి ఇందులో గురుకులాల హాస్టల్ విద్యార్థులు భాగస్వాములయ్యారని చెప్పారు.

సైన్సు అంటే జాయ్ ఆఫ్ లెర్నింగ్ : రాజా

జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా మాట్లాడుతూ దాదాపు 32 ఏండ్ల నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి సైన్సు సంబురాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో ఉన్న వారికి ఇవి సుపరిచితమే అని గుర్తుచేశారు. సైన్సు పట్ల ఆసక్తి పెంచడం, ప్రతి ఘటన సైన్సుతో ముడిపడ్డదే అని వివరించడం, సమాజంలో ఉన్న రకరకాల మూఢనమ్మకాలను పటాపంచలు చేసే లక్ష్యంతో సంబురాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేవలం మార్కులు, ర్యాంకులు అనే కాకుండా సైన్సును ' జాయ్ ఆఫ్ లెర్నింగ్' పద్ధతిలో నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. నవంబర్ 7న సీ.వీ.రామన్, మేడం మేరీక్యూరీ జన్మదినాల సందర్భంగా పాఠశాల స్థాయిలో పోటీలు మొదలయ్యాయని తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు గురుకులాల సొసైటీలతో పాటు ప్రయివేటు యాజమాన్యాలు సహకరించాయని ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రస్థానం ఒక ఉత్సాహవంతమైన అనుభవమని హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జేవీవీ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి శ్రవణ్ కుమార్, హైదరాబాద్ నగర నాయకులు డి.అల్తాఫ్, చాగంటి సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు పర్యవేక్షణ

సెంట్రలైజ్‌డ్ ఇంటిగ్రేటెడ్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు : మంత్రి దామోదర రాజనర్సింహ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సెంట్రలైజ్‌డ్ ఇంటిగ్రేటెడ్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో మంత్రి ప్రభుత్వ దవాఖాన్లలో డయాగ్నస్టిక్స్ ఎక్విప్‌మెంట్, ఫైర్ సేఫ్టీ, మెడిసిన్ తదితర అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయిలో ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు మానిటరింగ్ ఉండేలా నూతన వ్యవస్థ ఉండాలని అధికారులకు సూచించారు. డ్రగ్స్, ఎక్విప్‌మెంట్ మానిటరింగ్ కోసం త్వరలో సెంట్రల్ పోర్టల్ అందుబాటులోకి రానుందని తెలిపారు. ఒక్కో స్థాయిలో ఒక్కో అధికారికి బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. అత్యవసర మందుల జాబితా తరహాలోనే అత్యవసర పరికరాల జాబితా తయారు చేయాలని కోరారు. పరికరం స్థాయిని బట్టి రెండు రోజుల నుంచి 4 రోజుల్లో రిపేర్లు పూర్తి చేయాలన్నారు. వారంటీలో లేని యంత్రాల రిపేర్ల కోసం మెయింటనెన్స్ కాంట్రాక్ట్ ఇస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి తెలిపారు. దీంతో ఆయన ప్రతి ఎక్విప్‌మెంట్ రిపేర్‌కు ఒక టైమ్ పీరియడ్ ఉండాలనీ, ఆ టైమ్‌లో రిపేర్లు చేయకపోతే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర విభజన సమయంలో బయోమెడికల్ ఇంజనీర్ పోస్టులు ఏపీకి వెళ్లాయనీ, ఈ పదేండ్లలో బయోమెడికల్ ఇంజనీర్లను నియమించకపోవడంతో చిన్న చిన్న రిపేర్లకు కూడా బయటి వ్యక్తులపై ఆధారపడాల్సిన దుస్థితి నెలకొందని అధికారులు మంత్రికి వివరించారు. దీంతో మంత్రి, రాష్ట్ర స్థాయిలో చీఫ్ బయోమెడికల్ ఇంజనీర్ పోస్ట్ క్రియేట్ చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లాకు కనీసం ఒక బయోమెడికల్ ఇంజనీర్‌ను తాత్కాలిక పద్ధతిలో తక్షణమే నియమించాలని సూచించారు.

ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం ఏ స్థాయి హాస్పిటల్‌లో, ఏయే ఎక్విప్‌మెంట్ ఉండాలో మంత్రి ఆరా తీశారు. ఆ మేరకు ఉన్నాయో, లేవో హాస్పిటల్ వారీగా జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎక్విప్‌మెంట్ నిర్వాహణకు స్టాఫ్ తప్పనిసరిగా ఉండాలనీ, ఎక్కడైనా ఎక్విప్‌మెంట్ ఉండి స్టాఫ్ లేకపోతే వెంటనే సర్దుబాటు చేయాలని సూచించారు. కొంత మంది సిబ్బంది ఉద్దేశపూర్వకంగా మిషన్లను రిపేర్‌లో పెడుతున్నారని అధికారులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలనీ, రిపేర్లకు తొలుత వారినే బాధ్యులను చేయాలని సూచించారు. మెడిసిన్ సప్లై చేయిన్‌ను మూడు దశలుగా విభజించి, ప్రతి దశలోనూ ఒక్కో అధికారిని బాధ్యునిగా నియమించాలని మంత్రి ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కాలం గడిచిన తేదీ కంటే 3 నెలల ముందే మెడిసిన్‌ను వినియోగించాలనీ, లేనిపక్షంలో వెనక్కి పంపించాలన్నారు.

సెంట్రల్ మెడిసినల్ స్టోర్లు, హాస్పిటల్ ఫార్మసీ స్టోర్లలో రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఫార్మసిస్టులు పెట్టే మెడిసిన్ ఇండెంట్లను మెడికల్ ఆఫీసర్లు, హాస్పిటల్ సూపరింటెండెంట్లు పరిశీలించాలని, అలాగే హెచ్‌వోడీల స్థాయిలోనూ పరిశీలన జరగాలన్నారు. అవసరానికి మించి మెడిసిన్ కొని వృథా చేయడం, అవసరం లేకపోయినా సర్జికల్ ఐటమ్స్ కొనుగోలు చేసి వాటిని వినియోగించకపోవడం వంటి ఘటనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలుంటాయని మంత్రి హెచ్చరించారు.

ఉపాధ్యాయులకు ఫేషియల్ రికగ్నిషన్ హాజరు

- పైలట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలో అమలు

విద్యాశాఖ సంచాలకులు : ఈవి నరసింహారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ, స్థానిక సంస్థలు, మోడల్ స్కూళ్లు, తెలంగాణ సాధారణ గురుకులాలు, కేజీబీవీ, యూఆర్ఎస్‌లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ హాజరు (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి ఈనెల 10న ఉత్తర్వులు జారీచేశారు పైలట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లి జిల్లాలో అమలు చేయనున్నట్టు ప్రకటించారు. ఇందుకు సంబంధించి చర్యలు చేపట్టాలని ఆ జిల్లా విద్యాధికారి (డీఈవో)కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. నోడల్ అధికారి పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్' యాప్‌ను రూపకల్పన చేశామని వివరించారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వినియోగించే మొబైల్ ఫోన్లలో ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎఫ్ఆర్ఎస్ యాప్ ద్వారా ప్రతిరోజూ విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను విద్యాశాఖకు పంపించాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ విధానం అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి కూడా దీన్ని అందుబాటులోకి తేవాలని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వం భావించినప్పటికీ అమల్లోకి రాలేదు. పైలట్ ప్రాజెక్టు కింద పెద్దపల్లిలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ అమలు చేసిన తర్వాత అక్కడి అనుభవాలను బట్టి మిగిలిన అన్ని జిల్లాల్లో దీన్ని అమలు చేయడంపై పాఠశాల విద్యాశాఖ దృష్టి సారించనుంది. వచ్చే విద్యాసంవత్సరంలోగా అన్ని జిల్లాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని అమలు చేసే అవకాశమున్నది. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇంకోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించాలని విద్యాశాఖ నిర్ణయించిన విషయం తెలిసిందే. బడులకు గైర్హాజరు కావడంతోపాటు ఒకరికి బదులుగా మరొకరు విధులు నిర్వహించుండా విద్యాశాఖ చర్యలు చేపడుతున్నది. రాష్ట్రంలో 26,040 ప్రభుత్వ పాఠశాలల్లో 21,50,626 మంది విద్యార్థులు చదువుతున్నారు. 1,07,259 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు డైట్ కాలేజీల్లోనూ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు విధానం (ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25) నుంచే డైట్ కాలేజీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందితోపాటు విద్యార్థులకు కూడా ఎఫ్ఆర్ఎస్‌ను అమలు చేస్తామని పాఠశాల విద్యాశాఖ ప్రకటించింది.

టీజీ ఫుడ్స్ పనితీరుపై మంత్రి సీతక్క అసంతృప్తి

- సొంత నిర్ణయాలు తీసుకోవడం పై ఆగ్రహం
- నాసిరకం సరుకులు సప్లయ్ చేసే కాంట్రాక్టర్లకు సహకరిస్తే కఠిన చర్యలు
- ఒక టీమ్‌గా సమిష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం
- సచివాలయంలో టీజీ ఫుడ్స్‌పై మంత్రి సీతక్క సమీక్ష



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీజీ ఫుడ్స్ పనితీరుపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు సొంత నిర్ణయాలతో ముందుకెళ్లడాన్ని తప్పుబట్టారు. నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక టీమ్‌గా సమిష్టి నిర్ణయాలతో ముందుకెళ్లాలని ఆదేశించారు. గురువారం హైదరాబాద్ లోని సచివాలయంలో టీజీ ఫుడ్స్‌పై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అందులో టీజీ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఎంఎ ఫహీం, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, టీజీ ఫుడ్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిలో పనులు కేటాయించడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకున్నా.. తీరు మార్చుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖఅధికారులంతా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. కారుణ్య నియామకాలు, పదోన్నతు ల్లో నిబంధనలను ఉల్లంఘించడం సీరియస్ అయ్యారు. నాణ్యత లేని, శుభ్రత లేని సరుకులు సప్లై చేసిన కాంట్రాక్టర్లకు నోటీసువ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు సరఫరా చేసే బాలామృతం తయారుచేస్తున్న టీజీ ఫుడ్స్‌పై ఎంతో బాధ్యత ఉందని గుర్తుచేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలనీ, తప్పులు దొర్లితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భువనగిరి లో బాలామృతం దారి మళ్లింపు ఘటనపై విచారణకు ఆదేశించారు. బాధ్యులను గుర్తించి విధుల నుంచి తొలగించాలన్నారు. లక్షల మంది చిన్నారుల భవితవ్యంతో కూడుకున్న అంశమనీ, బాధ్యతతో విధులు నిర్వహించకుంటే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని హెచ్చరించారు

బిజినెస్

ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

- కేంద్రానికి రూ.62వేల కోట్ల డివిడెండ్
- మొండి బాకీలు 3.12 శాతానికి తగ్గుదల
- పెరిగిన నికర లాభాలు
- ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు మొండి బాకీల నియంత్రణలో మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి ప్రభుత్వ రంగ బ్యాంక్ (పీఎస్బీ)ల స్థూల నిరర్థక ఆస్తులు 3.12 శాతానికి దిగివచ్చాయని పేర్కొంది. 2018 మార్చి నాటికి జీఎన్‌పీఏ ఏకంగా 14.98 శాతంగా ఉందని వెల్లడించింది. ఎన్‌పిఎల గుర్తింపు, రీక్యాపిటలైజేషన్, రిజల్యూషన్, సంస్కరణలు తదితర కీలకమైన నాలుగు ప్రభుత్వ చర్యల వల్ల ఎన్‌పీఏలు తగ్గాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. ఎన్‌పీఏల పరిష్కారానికి 2015 నుంచి చేపట్టిన సంస్కరణలు బ్యాంక్‌ల పారుబకాయిల తగ్గుదలకు దోహదం చేశాయని పేర్కొంది. మరోవైపు బ్యాంక్‌ల మూలధన నిష్పత్తి 393 బేసిస్ పాయింట్లు పెరిగి 15.43 శాతానికి పెరిగింది. ఇది 2015 మార్చి నాటికి 11.45 శాతంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో పీఎస్బీలు రూ.1.41 లక్షల కోట్ల నికర లాభాలు సాధించాయి. ఇంతక్రితం 2022-23లో రూ.1. 05 లక్షల కోట్ల లాభాలను నమోదు చేశాయి. 2024-25 ప్రథమార్థంలో రూ.0.86 లక్షల కోట్ల నికర లాభాలు ప్రకటించాయి. గడిచిన మూడు సంవత్సరాల్లో పీఎస్బీలు రూ.61,964 కోట్ల డివిడెండ్‌ను అందించాయి.

"దేశంలోని ప్రతీ మూలకు ఆర్థిక సాధికారతను చేర్చడానికి పీఎస్బీలు తమ దృష్టిని కొనసాగిస్తున్నాయి. వాటి మూలధన సామర్థ్యం మెరుగుపడింది. మొండి బాకీలు తగ్గడంతో.. ఆస్తులు మెరుగుపడు తున్నాయి. ప్రభుత్వం పైనా ఆధారపడకుండా మార్కెట్ల నుంచి మూల ధనాన్ని సమకూర్చుకుంటున్నాయి." అని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడిం చింది. దేశంలో 54 కోట్ల జన్ ధన్ యోజన ఖాతాలు తెరువబడ్డాయని.. అదే విధంగా 52 కోట్ల సెక్యూరిటీ రహిత రుణాలను జారీ చేశామన్నారు. పీఎం ముద్ర, స్టాండ్ అప్ ఇండియా, పీఎం స్వనిధి, పీఎం విశ్వకర్మ పథకాల్లో అధిక రుణాలు జారీ చేశామన్నారు. దేశంలోని వాణిజ్య బ్యాంక్‌ల్లో 2014 నాటికి రూ.61 లక్షల కోట్లుగా ఉన్న రుణాల జారీ.. 2024 మార్చి ముగింపు నాటికి రూ.175 లక్షల కోట్లకు చేరింది. 2014 నాటికి దేశంలో 1,17,990 బ్యాంక్ శాఖలు ఉండగా.. 2024 సెప్టెంబర్ నాటికి 1,60,501 శాఖలకు పెరిగాయి. ఇందులో 1,00,686 శాఖలు గ్రామీణ, చిన్న పట్టణాల్లో ఉన్నాయి.

ఎలన్ మస్క్ సంపదకు ట్రంప్ కార్డ్

- రెండేండ్లలోనే రెట్టింపు వృద్ధి



వాషింగ్టన్ : టెస్లా అధినేత ఎలన్ మస్క్ సంపద ఆయన స్పేస్ ఎక్స్ కంపెనీ రాకెట్ల కంటే వేగంగా దూసుకుపోతోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపొందిన తర్వాత హద్దులు లేకుండా ఎగిసింది. గడిచిన రెండేండ్లలోనే రెట్టింపు అయ్యింది. వ్యక్తిగత సంపద పరంగా మస్క్ ఏకంగా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు. భారత కరెన్సీలో ఇది దాదాపు రూ.33 లక్షల కోట్లు. తన స్పేస్‌ఎక్స్‌లోని అంతర్గత వాటా విక్రయంతో మస్క్ సంపద దాదాపు 50 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం నికర విలువ 439.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకు ఎవరూ కూడా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన దాఖలాలు లేవు. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. కాగా.. ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌నకు మస్క్ మద్దతునివ్వడంతో ఆ తర్వాత టెస్లా షేర్లు ఏకంగా 65 శాతం పెరగడం విశేషం.

వధువులు అందంగా కనిపించేందుకు 5 చిట్కాలను పంచుకున్న యాస్మిన్ కరాచీవాలా

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రతి వధువు తమ పెళ్లి రోజున అందంగా కనిపించాలని కోరుకుంటుంది. దాని కోసం పరితపిస్తుంది. అయితే, పెళ్లి రోజు కోసం చేసే ప్రణాళిక, షాపింగ్ మరియు ఆహ్వానాలు వంటి అంతులేని పనుల మధ్య ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్ వంటివి తరచుగా వెనుకబడి పోతుంటాయి. ఫిట్‌నెస్ కోచ్ మరియు పిలాట్స్ నిపుణురాలు యాస్మిన్ కరాచీవాలా, వధువులు ఆత్మవిశ్వాసంతో మరియు ప్రకాశవంతంగా ఉండేందుకు ఈ ఐదు చిట్కాలను అందిస్తున్నారు:

- కాలిఫోర్నియా బాదంపప్పులను తెలివిగా తినండి
- వ్యాయామం కీలకం
- హైడ్రేషన్ అవసరం
- శ్వాస మరియు కదలిక ద్వారా ఒత్తిడిని నిర్వహించండి
- విశ్రాంతి మరియు పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వండి